# వాస్తవం

డిజిటల్ పత్రిక

ఉన్నది ఉన్నట్లుగా

డెయిలీ.కామ్

శుక్రవారం
09.01.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)







# ఎండగడతాం తిప్పికొడతాం

## భారీ సభలకు అధికార,విపక్షాలు రెడీ



- ఉమ్మడి జిల్లాల్లో కాంగ్రెస్ భహిరంగ సభలు
- మున్సిపల్ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ నిర్ణయం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి బాధ్యతలు
- ములుగు సభకు రాహుల్,సోనియాలకు ఆహ్వానం
- ప్రభుత్వ వైఫల్యాలపై సభలతో జనంలోకి బీఆర్ఎస్
- బీఆర్ఎస్ విమర్శలను తిప్పికొట్టే వ్యూహంలో హస్తం

19

మరికొన్ని రోజుల్లో మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో సైతం ప్రభంజనం సృష్టించాలని కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అలాగే ప్రభుత్వంపై ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న విమర్శలను తిప్పికొట్టే లక్ష్యంతో అధికార కాంగ్రెస్ పార్టీ సంచలన నిర్ణయం తీసుకుంది.తెలంగాణలోని తొమ్మిది ఉమ్మడి జిల్లాల్లో భారీ బహిరంగ సభలు నిర్వహించనుంది. ఫిబ్రవరి 3 నుంచి 9వ తేదీ వరకు ఈ బహిరంగ సభలు నిర్వహించాలని తేదీలను ఫిక్స్ చేసింది. ఇంకోవైపు రాష్ట్రంలో రేవంత్ ప్రభుత్వ తీరును ఎండగడతామంటూ బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు.అందుకోసం భారీ బహిరంగ సభలు నిర్వహిస్తామంటూ ఆయన ఇప్పటికే మీడియా వేదికగా స్పష్టమైన ప్రకటన చేశారు. అలాంటి వేళ బీఆర్ఎస్ పార్టీ కంటే ముందే భారీ బహిరంగ సభలు నిర్వహించడం ద్వారా ప్రజల్లోకి వెళ్లాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది.

## 'వేదాంత' సంపదలో 75% సమాజానికే



పారిశ్రామికవేత్త అగర్వాల్ వెల్లడి
కుమారుడి మరణంపై తీవ్ర ఆవేదన

20

## వాహనాల రిజిస్ట్రేషన్ మరింత సులభతరం

అధికృత డీలర్‌కే శాశ్వత రిజిస్ట్రేషన్ బాధ్యత : రవాణాశాఖ



**హైదరాబాద్, జనవరి 7 :** కొత్తగా వాహనాల రిజిస్ట్రేషన్ ప్రకియను మరింత సులభతరం చేస్తూ రాష్ట్ర రవాణా శాఖ కీలక నిర్ణయం తీసుకున్నది. ఇకపై కొత్తగా కొనుగోలు చేసే నాన్ ట్రాన్స్‌పోర్ట్ మోటర్ సైకిళ్లు, కార్లకు మొదటి రిజిస్ట్రేషన్ సమయంలో వాహనాన్ని ఆర్టీవో కార్యాలయానికి తీసుకెళ్లాల్సిన అవసరం లేదని పేర్కొన్నది. వాహనం కొనుగోలు చేసిన తర్వాతే అధికృత డీలర్ శాశ్వత రిజిస్ట్రేషన్ కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేస్తారని వెల్లడించింది. అవసరమైన పత్రాలు డీలర్ ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తారని వివరించింది. రవాణాశాఖ అధికారి దరఖాస్తును పరిశీలించి, రిజిస్ట్రేషన్ నంబర్ కేటాయిస్తారని తెలిపింది. స్పీడ్ పోస్ట్ ద్వారా రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ (ఆర్సీ) యజమానికి పంపనున్నట్టు తెలిపింది. ఈ విధానంతో సమయం ఆదా అవడంతోపాటు వాహన రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం కానున్నట్టు పేర్కొన్నది. ఈ కొత్త విధానం కేవలం కార్లు, బైక్‌లకు మాత్రమే వర్తిస్తుందని స్పష్టం చేసింది. వాణిజ్య వాహనాలకు వర్తించదని వెల్లడించింది.

# 'బాగున్నరా అమ్మ'

### ఇంటికొచ్చిన మహిళా మంత్రులకు కేసీఆర్ ఆత్మీయ పలకరింపు



**ఎర్రవెల్లి :** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గురువారం తన ఇంటికి వచ్చిన రాష్ట్ర మహిళా మంత్రులను 'బాగున్నరా అమ్మ' అంటూ ఆత్మీయంగా పలకరించారు. వారికి సాదర స్వాగతం పలికారు. కేసీఆర్, ఆయన సతీమణి శోభమ్మ వారికి అతిథి మర్యాదలు చేశారు. సంప్రదాయం ప్రకారం పసుపు కుంకుమలు, చీర, తాంబూలాలతో ఆ ఆడబిడ్డలను సత్కరించారు. రాష్ట్ర దేవదాయ ధర్మదాయ, అటవీ శాఖల మంత్రి కొండా సురేఖ, పంచాయతీ రాజ్, మహిళా శిశు సంక్షమ శాఖల మంత్రి దనసరి సీతక్క గురువారం ఎర్రవెల్లిలోని కేసీఆర్ నివాసానికి వెళ్లి, వారిని మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు రావాలని ప్రభుత్వం తరపున ఆహ్వానించారు. మరికొద్ది రోజుల్లో మేడారం జాతర ప్రారంభం కానుండటంతో జాతరను సందర్శించాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి ఆహ్వాన పత్రికను అందజేశారు. అదేవిధంగా మేడారం ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా కేసీఆర్ దంపతులు అందించిన తేనీటి విందును మహిళా మంత్రులు స్వీకరించారు. కాసేపు పరస్పర యోగక్షమాల గురించి వారు మాట్లాడుకున్నారు. ఇష్టాగోష్టి అనంతరం మహిళా మంత్రులు తిరుగు ప్రయాణం అయ్యారు. అంతకుముందు మహిళా మంత్రులు ఎర్రవెల్లిలోని కేసీఆర్ నివాసం దగ్గర వాహనాలు దిగగానే మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ వారికి పుష్పగుచ్ఛాలు అందించి సాదరంగా ఆహ్వానించారు.

# శ్రీ దారి మైసమ్మ అమ్మవారి పునఃప్రతిష్ఠ మహోత్సవం

## సొంత ఖర్చులతో ఆలయాన్ని నిర్మించిన కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్వి ప్రకాష్



**వాస్తవం : గోదావరిఖని టౌన్**

స్థానిక రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 11వ డివిజన్ జ్యోతి నగర్ ప్రాంత ప్రజల ఆరాధ్య దైవం శ్రీ దారి మైసమ్మ అమ్మవారి ఆలయ పునఃప్రతిష్ఠా కార్యక్రమం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్,మనాలి ఠాకూర్ దంపతుల ఆదర్శంతో గురువారం అత్యంత వైభవంగా నిర్వహించబడింది.ప్రజాసేవే లక్ష్యంగా,అమ్మవారిపై ఉన్న అచంచల భక్తితో స్థానిక,మాజీ కార్పొరేటర్ శ్రీ పెద్దెల్లి తేజస్వి ప్రకాష్ తన సొంత ఖర్చులతో ఈ ఆలయాన్ని నూతనంగా నిర్మించారు.అమ్మవారి కృపతో ఆలయ నిర్మాణం పూర్తి కావడంతో,శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి విగ్రహ ప్రతిష్ఠాపన గావించారు.ఈ సందర్భంగా జ్యోతి నగర్ మరియు పరిసర ప్రాంతాల ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలతో తరలివచ్చి అమ్మవారికి మొక్కలు సమర్పించుకున్నారు.ఆలయప్రాంగణం భక్తుల కోలాహలం,మంగళ వాయిద్యాలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది.ఈ సందర్భంగా కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్వి ప్రకాష్ మాట్లాడుతూ: “డివిజన్ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని,ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారిని వేడుకున్నాను.భక్తుల సౌకర్యార్థం ఈ ఆలయాన్ని నిర్మించడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను.ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలని, అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకుంటున్నాను.ఈ కార్యక్రమంలో డివిజన్ పెద్దమనుషులు అయిందాలరాజనర్సున్న,ఇల్లందుల ఆనంద్,శనిగరపు రమేష్, సుదర్శన్,రామస్వామి,సాతురీ కృష్ణ, శంకర్,మాటూరు రాజేశ్వరి, నాతరి మల్లేష్ పాటు బస్తీ ప్రజలు, యువకులు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారినిదర్శించుకున్నారు.

## సింగారం గ్రామ అభివృద్ధికి ఎంపీ నిధులు కేటాయించాలని వినతి



**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**

ఎల్లారెడ్డిపేట మండలంలోని సింగారం గ్రామానికి చెందిన నూతన ప్రజా ప్రతినిధులు గ్రామ అభివృద్ధి కోసం కరీంనగర్ ఎంపీ, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సింగారం గ్రామంలో మౌలిక వసతులు, రహదారులు, త్రాగునీటి సౌకర్యాలు, డ్రైనేజీ వంటి అభివృద్ధి పనుల కోసం ఎంపీ నిధులను కేటాయించాలని కోరినట్లు గ్రామ పాలకవర్గ సభ్యులు తెలిపారు.గ్రామ సమగ్ర అభివృద్ధికి సహకరించాలని కోరుతూ ఎంపీకి సమస్యలను వివరించినట్లు నూతన ప్రజా ప్రతినిధులు పేర్కొన్నారు.

## జాతీయస్థాయి హాకీ పోటీలకు ఎంజెపి విద్యార్థి ఎంపిక




**వాస్తవం : దౌల్తాబాద్**

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అండర్ 19 జాతీయ స్థాయి హాకీ పోటీలకు దౌల్తాబాద్ మహాత్మ జ్యోతి బాపూలే బాలుర కళాశాల విద్యార్థి చరణ్ ఎంపికైనట్లు ప్రిన్సిపల్ స్వప్న తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల సరూర్ నగర్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీలలో మంచి ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపిక కావడం జరిగిందన్నారు. ఈనెల 12న రాజస్థాన్ రాష్ట్రం ఉదయపూర్‌లో జరిగే పోటీలలో తెలంగాణ హాకీ జట్టు తరఫున పాల్గొంటారని అన్నారు. జాతీయ స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి కళాశాలకు, దౌల్తాబాద్ మండలానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కళాశాల విద్యార్థి జాతీయస్థాయిలో ఎంపిక అయ్యేవిధంగా మంచి శిక్షణ ఇచ్చిన కళాశాల పిడి సాయికృష్ణ, పిఈటిలు డాంబు, బసవరాజులను అభినందించారు.

# ఎల్లారెడ్డిపేట గ్రామ అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**

ఎల్లారెడ్డిపేట గ్రామంలోని అంబేద్కర్ నగర్ కాలనీలో మంజూరైన ఎస్ఆర్‌పీఎస్‌సీసీ నిధులు రూ.48 లక్షలతో చేపట్టనున్న డ్రైనేజీ నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ ఎలగందుల నర్సింలు పాలకవర్గం ఆధ్వర్యంలో శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మార్కెట్ కమిటీ చైర్మన్ సవేరా బేగం గౌస్, సెస్ డైరెక్టర్ వరస కృష్ణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి,మాజీ ఫ్యాక్స్ చైర్మన్ గుండారం కృష్ణారెడ్డి పాలఅదేవిధంగా నంది కిషన్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మెండే శీను,బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ ప్రజల కు మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా పాలక వర్గం పని చేస్తుందని సర్పంచ్ ఎలగందుల నర్సింలు తెలిపారు.

# ఉప్పొంగిన గాయత్రి పంపు హౌస్



**వాస్తవం : రామడుగు**

మండలం లోని లక్ష్మపూర్,వెంకట్రావుపల్లె, కిష్టంపల్లె, దత్తోజిపేట్,గ్రామాల పంట పొలాలకు నీటి కొరత ఏర్పడకుండా రైతుల కోరిక మేరకు నీటిపారుదల శాఖ మంత్రి వర్యులు శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డితో మాట్లాడి లక్ష్మపూర్ గాయత్రి పంపు హౌస్ నీటిని విడుదల చేయించిన చొప్పదండి శాసన సభ్యులు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా శ్రీ మేడిపల్లి సత్యం నీటిని విడుదల చేసిన సందర్భంగా ఈ గ్రామాల రైతుల పక్షన మండలాల ప్రజల పక్షన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, రామడుగు మండల కాంగ్రెస్ అధ్యక్షులు జవ్వాజి హరీష్ మాట్లాడుతూ రామడుగు మండలం లక్ష్మపూర్ గాయత్రి పంప్ హౌస్ నుంచి గోదావరి నది జలాల ఎత్తుపోతాలు యసంగి పంటకు సాగునీరు అందించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంది ఒక పంపుతో 3,300 క్యూసెక్కుల ఎత్తిపోతల జలాలను తరలిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు లక్ష్మపూర్ సర్పంచ్ అనంత రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పిండి సత్యం, ఉప సర్పంచ్ల అధ్యక్షులు కటుకం మనీష్, వెంకట్రావు పల్లె సర్పంచ్ కత్తి సమత మధు, ఉపసర్పంచి కట్ల రవళి వెంకటేష్, ఈశ్వర్, రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి అజయ్, నాయకులు బండారి భువన్ కుమార్,తడగొండ లక్ష్మణ్,రవీందర్,బిట్టు దేవ కిషోర్,రామ్ రెడ్డి,మహేష్,వేణు,సాయి, అనిల్, రైతులు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

# కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలి

### సాధన సమితి అధ్యక్షులు పరశురాం

**వాస్తవం: ధర్మారం**

కరెన్సీ నోట్లపై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటో ముద్రించాలని డిమాండ్ చేస్తూ కరెన్సీపై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు జేరిపోతుల పరుశురాం కోరారు. ఈ సందర్భంగా గురువారం జాతీయ ఉపాధ్యక్షులు బొల్లి స్వామి ఆధ్వర్యంలో ధర్మారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద విలేకరులతో మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ కమిటీ ఆధ్వ ర్యంలో పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న క్రమంలో జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచంద్రంను కలిసి కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో ముద్రించేందుకు కృషి చేయాలని వినతిపత్రం ఇవ్వడం జరిగిందని, ఆయ న వెంటనే స్పందిస్తూ ఆర్బిఐ గవర్నర్. కేంద్ర ఆర్థిక శాఖ వ్యవహారాల మంత్రికి లేఖ రాశామన్నారు. ఇట్టి విషయం అంబేద్కర్ ఫోటో సాధన



సమితి జాతీయ కమిటీకి మెయిల్ ద్వారా,రిజిస్టర్ పోస్టు ద్వారా మనకు పంపించడం జరి గిందని అన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ కమిషన్ సభ్యుని కి కృతజ్ఞతలు తెలిపారు. ఆర్థిక వ్యవహారాల శాఖ పరిశీ లన చేసి ఇది న్యాయమైన కోరిక అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని తెలిపారు. దీనిని కేంద్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీల్లో ఉన్న మంత్రులు ఎంపీలు ఎమ్మె ల్యేలు అమలు చేయాల్సిందేనని కోరారు. కానీ ఇం తవరకు కరెన్సీపై అంబేద్కర్ ఫో టో ముద్రించడం లే దు. అందువల్ల మార్చి 5న ఢిల్లీ పై దండోరా కార్యక్ర మం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 2026న జరిగే అంబేద్కర్ జయంతో త్సవ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ ఈ అంశాన్ని అమలు చేసే విధంగా మాట్లాడి సపోర్టు చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్య క్రమంలో కరెన్సీపై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ ఉపాధ్యక్షులు బొల్లిస్వామి, ఎర్రగుంటపల్లి సర్పంచ్ దూడ ప్రియాంక తిరుపతి, కొత్తూరు మాజీ సర్పంచ్ మద్దెల నరసయ్య.నాయకులు సుంచు మల్లేశం,నేరువట్ల మహేందర్, నేరువట్ల రవి, బొల్లి నందయ్య, పుల్లకొల్ల లింగమూర్తి, ఇరుగురాల రాజనర్సయ్య, బొల్లి రాజం,సంఘోమ్ రాజ్ కుమార్,తీగుట్ల ప్రణయ్ కుమార్, పాల్గొన్నారు.

# కమలంలో గందరగోళం

### క్యాడర్‌ను పెంచుకోడంలో నిరాసక్తత
### ఇట్లయితే కష్టమే
### సీనియర్ల అసంతృప్తి

**వరంగల్ ప్రతినిధి : వాస్తవం**

ఆపరేషన్ సింధూర్‌తో ఓ వెలుగు వెలిగిన కమలంలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి.. పోస్టర్లు అతికించిన నాటి నుంచి జెండాలు భుజాన మోసిన సీనియర్ కార్యకర్తలు మానసికంగా మదనపడుతున్నట్లు తెలిసింది.ప్రధానంగా వరంగల్ క్యాడర్‌లో ఈ పరిస్థితి కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. కనీస నాయకత్వ లక్షణాలు లేని కొందరికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని సీనియర్ నాయకులు కొందరు ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లా, నగర, మండల కమిటీల ఊసే లేకుండా పోయిందని అంటున్నారు.వరంగల్ జిల్లాలో వేళ్ళమీద లెక్కించే నాయకులతోనే పార్టీని నడిపిస్తారాని ప్రశ్నించారు. వాపును చూసి బాలుపనుకుంటే కష్టమేనని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.ఇదిలాగే కొనసాగితే రానున్న పురపాలక సంస్థ ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు నల్లేరు మీద నడకలా తయారవుద్దని ఎద్దేవా చేశారు. కమిటీల విషయం పక్కన బెడితే కొందరు నాయకులు ప్రజలకు అందుబాటులో ఉండరని,ఎన్నికలప్పుడే ప్రజలు గుర్తుకు వస్తారనే అపవాదు ఉంది.ఈ నేపథ్యంలో పార్టీని గాని,పార్టీ కార్యక్రమాలు గాని ఏ విధంగా ముందుకు తీసుకెళ్తారని ఆ పార్టీ వర్గాలు ప్రశ్నిస్తున్నాయి. మొన్న జరిగిన స్థానిక ఎన్నికల్లో కమలం వికసించక పోవడానికి పార్టీలో ముసలం ఏర్పడతమే ప్రధాన కారణమని తెలిసింది. క్షేత్ర స్థాయిలో క్యాడర్ నిర్మాణం చేయడంలో జిల్లా నాయకత్వం ఆసక్తి చూపడం లేదని ఆ పార్టీ సీనియర్లు ఆరోపించారు.అంతేకాదు కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించిన దాఖలాలు లేవు. జిల్లా నాయకత్వం సీనియర్ కార్యకర్తలతో మాట్లాడిన సందర్భాలు కూడా తక్కువేనని అంటున్నారు. తమ కష్టసుఖాలు చెపుకోడానికి కూడా జిల్లా నాయకులు అందుబాటులో ఉండటం లేరని ఆరోపించారు. ముఖ్యంగా వరంగల్ జిల్లాలోని పరిస్థితులు దారుణంగా ఉన్నాయని పలువురు బీజేపీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీకి ఎంత సేవ చేసినా తమకు గుర్తింపు ఉండటం లేదని వాపోయారు. నేతలుగా దర్పం వెలగబెడుతున్నారు తప్ప తమను ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంలో రాష్ట్ర నాయకత్వం పట్టించుకోవాల్సిన అవసరం ఉందని పలువురు నాయకులు కోరుతున్నారు..

# సైబర్ నేరాలపై అవగాహన

### మహిళ రక్షణ,పిల్లల సంరక్షణపై
### మర్రిపల్లి కస్తూర్బా బాలికా విద్యాలయంలో అవగాహన
### గ్రామ గ్రామాన సైబర్ వాల్ పోస్టర్‌లతో ప్రదర్శన

**వాస్తవం : వేములవాడ**

వేములవాడ రూరల్ గ్రామాల్లో సైబర్ నేరాలపై అవగాహన కల్పించడం జరుగుతుంది. మహిళ రక్షణ, పిల్లల సంరక్షపై మండలంలోని మర్రిపల్లి కస్తూర్బా బాలికల వసతి పాఠశాలలో సైబర్ నివారణ పై అవగాహన కల్పించారు.గ్రామ గ్రామాన వాల్ పోస్టర్లతో ప్రచార నిర్వహించారు.మహిళారక్షణ, పిల్లల సంరక్షణ అనే థీమ్ మీద అవగాహన కల్పించటం జరిగిందని వేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం తెలిపారు.ప్రతి పోలీస్ స్టేషన్ కి ఒక సైబర్ వారియర్ కానిస్టేబుల్ ని నియమించి సైబర్ నేరాల పై అవగాహన కల్పించటం జరుగుతుందిని, వేములవాడ రూరల్ నుండి కానిస్టేబుల్ రాజశేఖర్ ఈ సైబర్ నేరాల పై విస్తృత అవగాహన కల్పిస్తున్నారని, ముఖ్యం గా ఓ టీ పి ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్, ఏ పి కే ఫైల్ స్కామ్, బెట్టింగ్ ఆప్స్, ఆన్ లైన్ షాపింగ్ స్కామ్, మహిళ ల రక్షణ కు సంబందించిన డేటింగ్ యాప్ మోసాలు, సైబర్ బుల్లీయింగ్, సైబర్ స్టాకింగ్, మ్యాట్రిమోనియల్ ఫ్రాడ్స్, సంబంధించిన నేరాలు వంటి అంశాలపై విద్యార్థులకు, ప్రజలకు సులభంగా అర్థమయ్యే విధంగా వివరించటం జరుగుతుందని తెలిపారు.సైబర్ నేరాల పట్ల ఎల్లప్పుడు జాగ్రత్తగా ఉండాలని, అనుమానాస్పద లింకులు, కాల్స్, మెసేజ్‌లకు స్పందించకూడదని సూచించారు. ఏదైనా సైబర్ మోసాలకు గురైన



వెంటనే 1930 సైబర్ క్రైం హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేయాలని, లేదా,ఊఊఊ.ఎఎవతీఔతీఅఎవ.స్త్రశీఙ.అఅ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్ర మంలో వేములవాడ మండలంలోని మర్రిపల్లి గ్రామ సర్పంచ్ లాస్య ప్రణీత్,పాఠశాల ఇంచార్జి నవ్య, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పీర్జాదిగూడలో సంక్రాంతి సంబురాలు



**11వ తేదీ ముగ్గుల పోటీలకు ముస్తాబవుతున్న నగరం**

**ముగ్గుల పోటీల పోస్టర్ ఆవిష్కరించిన మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి**

మేడిపల్లి : వాస్తవం

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని బీఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు నిర్మల ఆధ్వర్యంలో,11-01-2026 ఆదివారం మేడిపల్లిలోని పార్టీ కార్యాలయం వెనక ఉన్న గ్రౌండ్లో జరగనున్న ముగ్గుల పోటీల పోస్టర్‌ను మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ముగ్గుల పోటీల ద్వారా మహిళల్లో కళాత్మకతను ప్రోత్సహించడంతో పాటు,ప్రజల్లో పండుగ ఉత్సాహాన్ని మరింత పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, దొంతిరి హరిశంకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, యూత్ అధ్యక్షులు ప్రభు,అలాగే శ్యామల సాయిలు,శ్రీనివాస్ రెడ్డి,శ్యామల శ్రీనివాస్,ఆకుల సత్యనారాయణ,ఆంజనేయులు,రాజ శేఖర్ రెడ్డి,సతీష్ గౌడ్,అశోక్,శేఖర్,బుల్లెట్ శంకర్, కిరణ్ నాయక్,అమర్ పటేల్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శ్రీకారం



వాస్తవం : ఉప్పల్

నాచారం డివిజన్ లో రూ,86 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఇందులో భాగంగా రూ,33 లక్షలతో సాయి నగర్ చౌరస్తా లో కాంక్రీట్ పలాజో ఈస్ట్ గేట్,కమ్యూనిటీ హాల్ వరకు నూతన సిసి రోడ్డు నిర్మాణానికి రూ,53 లక్షలతో వ్యయంతో శ్రీ రాఘవేంద్ర నగర్ లోని వీధి నెంబర్3,4,5,7 లలో నూతన సిసి రోడ్డు నిర్మాణ పనులను గురువారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మరెడ్డి నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం డ్రైనేజీ పనులు పూర్తిచేసి రోడ్లకు నిధులు మంజూరు చేయించి నందుకు ఎమ్మెల్యేకు,కార్పొరేటర్‌కు సాయి నగర్,రాఘవేంద్ర నగర్ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ రమేష్ బాబు,డి ఈ ఉమామహేశ్వరి, వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్,బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు సాయి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు,రాఘవేంద్ర నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం



వాస్తవం : దౌల్తాబాద్

సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం లారిందని సర్పంచ్ బండారులాలు, ఉప సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు గడ్డం నాగరాజు అన్నారు. గురువారం దౌల్తాబాద్ మండలం తిరుమలాపుర్ గ్రామానికి చెందిన మంద లాలుకు రూ. 54 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరైనా సరే అనారోగ్యానికి గురైనప్పుడు సీఎం సహా నిదికి దరఖాస్తు చేసుకొని లబ్ది పొందాలని అన్నారు. ఈకార్యక్రమంలో బండారు దేవేందర్, యాదవ రెడ్డి, రమేష్ గౌడ్, వెంకయ్య, లక్ష్మనారాయణ, స్వామి, బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నీటి వృధాను అరికట్టేదెవరు?

**మంథని ఎంపీడీవో కార్యాలయంలో వృధాగా పోతున్న నీరు**



వాస్తవం : మంథని

మంథని మండల ప్రజా పరిషత్తు కార్యాలయం ఆవరణలో బోరు మోటారు వద్ద పైపు లీకేజీతో నీరు వెదజిమ్ముతున్నది. దీంతో పక్కనే ఉన్న ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ముందు నీరు నిలిచి రాకపోకలకు ఇబ్బందిగా తయారైంది. కార్యాలయ అవసరాలకు నీటి సరఫరా చేసే క్రమంలో మోటార్ వద్ద పైపు లీకేజీ కారణంగా నీరు వృధాగా పోతూ బురుదమయంగా తయారవుతున్నది. సంబంధిత అధికారులు తక్షణమే నీరు వృధా పోకుండా తగిన చర్యలు తీసుకోవాలని కార్యాలయానికి వచ్చి వెళ్లే ప్రజలు కోరుతున్నారు.

# బీసీ సబ్ ప్లాన్ వెంటనే అమలు చేయాలి

**వినతి పత్రం అందజేసిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు**

వాస్తవం : రామడుగు



తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్రంలో బీసీ సబ్ ప్లాన్ అమలు చేయాలని ఈరోజు చొప్పదండి నియోజకవర్గం లోని రామడుగు మండల ఎమ్మార్వో లీవ్‌లో వుండటం వల్ల డిప్యూటీ ఏమార్వో కి వినతి పత్రం అందజేసిన చొప్పదండి తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు కొప్పుల వెంకటేష్ , బోయినపల్లి మండల అధ్యక్షుడు కొంకటి శ్రీధర్ ,పిట్టల రాజేందర్ ,కుంబోజి శ్రీనివాస్, పిట్టల మహిపాల్ ,నేరెళ్ల అనిల్, తదితరులు పాల్గొన్నారు.






# గ్రేస్ సర్వీస్ సొసైటీ సేవలు అభినందనీయం




### కుర్నపల్లి సర్పంచ్ శ్యామల తిరుపతిరావు

చర్ల : వాస్తవం

గ్రేస్ సొసైటీ మిషనరీ ఆధ్వర్యంలో నిరుపేదలకు అందిస్తున్న సేవలు అభినందనీయమని కుర్నపల్లి సర్పంచ్ శ్యామల తిరుమలరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోనే కాకుండా అనేక ప్రాంతాల్లో క్రైస్తవ మిషనరీలు మారుమూల గిరిజన ప్రాంతాల్లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సేవలందిస్తున్నారని కొనియాడారు. చర్ల దుమ్ముగూడెం మండలంలో 79 మంది వితంతువులకు గ్రేస్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో చర్ల ఏరియా నాయకులు పాస్టర్ పున్నం సొలొమోను అధ్యక్షతన ఉచితముగా దుప్పట్లు చీరలు పంపిణి చేసారు. చర్ల మండలం కుర్నపల్లి తదితర గ్రామాల్లో గ్రామ పంచాయితీ సర్పంచ్ శ్యామల తిరుపతిరావు చేతుల మీదుగా 45 అదేవిధంగా దుమ్ముగూడెం మండలంలో చేరుపల్లి, తూరుబాక తదితర గ్రామాల్లో 34 మంది సర్పంచ్ కొరస దుర్గ, ఉప సర్పంచ్ రేసు కుమారి, సర్పంచ్ శైలజ చేతుల మీదుగా దుప్పట్లు, చీరలు ఉచితముగా పంపిణి చేసారని సంస్థ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రములో చర్ల ఏరియా నాయకులు పున్నం సొలోమోన్ గారు సంఘ కాపరి.జి.జాన్ విక్టర్ సంఘ కాపరి.పి.రత్న కుమారి సంఘ కాపరి.సాధన పల్లి.వేణి కుమారి మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# 123 సీనియర్ సిటిజన్ కేసుల పరిష్కారం

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### వయో వృద్ధులు తమ ఫిర్యాదులను ముందుగా ఆర్డిఓ వద్ద నమోదు చేయాలి

వాస్తవం : పెద్దపల్లి జిల్లా ప్రతినిధి



జిల్లాలోని వయో వృద్ధుల నుండి వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. వయో వృద్ధులైన తల్లితండ్రులను వారి పిల్లలు పట్టించుకోని సందర్భంలో చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో 152 మంది వయో వృద్ధులు తమ పోషణ గురించి పిల్లలు ఏ మాత్రం బాధ్యత వహించటం లేదని ఫిర్యాదు చేయగా,వాటిని పరిశీలించి ఇప్పటి వరకు 123 ఫిర్యాదులు పరిష్కరించామని,మరో 29 ఫిర్యాదులు పరిష్కార దశలో ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు.ట్రిబ్యునల్ లో క్షుణ్ణంగా విచారించిన తర్వాత సీనియర్ సిటిజన్స్ సంరక్షణ చట్టం ప్రకారం తల్లిదండ్రులకు పోషణ నిమిత్తం కొంత సొమ్ము ప్రతి నెల చెల్లించాల్సిందిగా పిల్లలకు ఆదేశాలు జారీ చేశామని,వయో వృద్ధుల కేసులలో వృద్ధులైన తల్లితండ్రులను పోషించే బాధ్యత వారి పిల్లలకే ఉంటుందని పరిష్కారం చూపామని,ట్రిబ్యునల్ ఇచ్చిన ఆదేశాలు పాటించని పిల్లలకు వారసత్వంగా వచ్చే ఆస్తిని తల్లిదండ్రులకు మార్పు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు.వయో వృద్ధులు పిల్లలు సరిగ్గా చూడటం లేదనే ఫిర్యాదులను ముందస్తుగా సంబంధిత రెవెన్యూ డివిజన్ అధికారి వద్ద నమోదు చేయాలని,ఆర్డిఓ వద్ద సమస్య పరిష్కారం కాని పక్షంలో జిల్లా కలెక్టర్ వద్ద ఫిర్యాదు నమోదు చేయాలని,నేరుగా జిల్లా కలెక్టర్ వద్ద ఫిర్యాదు నమోదు చేయవద్దని,ఈ అంశాన్ని వయో వృద్ధులు గమనించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# శబరి యాత్రకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు

### అన్నదానం చేసిన మాజీ ఎమ్మెల్యే కాంతి కిరణ్

వాస్తవం : అందోల్



కఠోర నియమదీక్షలతో 41 రోజు గడిపిన అయ్యప్ప స్వాములు గురువారం నాడు శబరిమలై బయలుదేరారు. జోగిపేట పట్టణంలోని అయ్యప్ప దేవాలయంలో ఇరుముడులు ధరించిన అయ్యప్ప మాలదారులు ఉదయం నుండే ప్రత్యేక పూజలు చేసి ఇరుముడిలు ధరించి అయ్యప్ప నామ స్మరణతో పూజలు భజనలు చేసి శబరిమలై బయలుదేరారు.అయ్యప్ప మాల దారులను కుటుంబ సభ్యులు బంధుమిత్రులు అధిక సంఖ్యలో హాజరై వారిని భక్తిశ్రద్ధలతో సాగనంపారు. వీరికి అన్న ప్రసాదం( బిక్ష) అందోల్ మాజీ శాసనసభ్యులు చంటి క్రాంతి కిరణ్ ఏర్పాటు చేశారు. చివరి నిమిషంలో ఆయన గైరాజర్ కావడంతో టిఆర్ఎస్ నాయకులు హాజరై కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు. అయ్యప్ప మాలధార్ల వీడ్కోలు కార్యక్రమం అన్నదాన కార్యక్రమం విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పి నారాయణ పట్లూరి శివశేఖర్, మాజీ ఎంపీపీ రమా గౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ లు మల్లికార్జున గుప్తా,డిబి నాగభూషణం,నాయకులు చాపల వెంకటేశం, బీర్ల శంకర్,రొయ్యల సత్యం,జిన్నా విజయ్ కుమార్, దిలీప్ శంకర్ రావులు ఉండగా,ఎర్రగొల్ల మహేష్ స్వామి గురు స్వామి తో పాటు అయ్యప్ప స్వాములు శబరి యాత్రకు బయలుదేరారు.

# సాయి మందిరంలో అన్నదానం, ప్రత్యేక పూజలు



వాస్తవం : కోదాడ

మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామం సాయి మందిరంలో చైర్మన్ నల్లపాటి నరసింహారావు ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక పూజా కర్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన నల్లపాటి సిద్దు శేఖర్ శ్రావణి దంపతుల కుమారుడు నిర్వాన్ రామ్ పుట్టినరోజు సందర్భంగా అన్నదాతలకుగా వ్యవహరిస్తూ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థ ప్రసాదాలు సేవించారు. అనంతరం దేవాలయ చైర్మన్ నల్లపాటి నరసింహారావు మాట్లాడుతూ దేవాలయంలో ప్రతి గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. మాకు సహకరిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈదర నరసింహారావు, ఈదర వెంకటేశ్వర్లు, ఆదినారాయణ, సత్యనారాయణ, వీరభద్రం (పటేల్), అర్చకులు సాయి శర్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### వేములవాడలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక

వాస్తవం : వేములవాడ

వేములవాడ సబ్ డివిజన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకు శుక్రవారం విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు నిజామాబాద్ ఫోరం చైర్మన్ నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు...వేములవాడ మల్లారం రోడ్డులోని రాజశ్రీ ఫంక్షన్ హాల్లో ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంట వరకు ఈ కార్యక్రమం జరుగుతుంది.వేములవాడ పట్టణం,వేములవాడ రూరల్,చందుర్తి , రుద్రంగి మండలాలకు చెందిన సిరిసిల్ల విద్యుత్ సహకార సంస్థ వినియోగదారులు తమ ఫిర్యాదులను అందజేయవచ్చు.విద్యుత్ బిల్లులు,మీటర్లు,ట్రాన్స్‌ఫార్మర్లు లేదా ఇతర సాంకేతిక సమస్యలతో ఇబ్బంది పడుతున్న వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



### శివ స్వాములకు సరుకులు అందజేసిన

# శివ శేఖర్ కుటుంబ సభ్యులు



## రాజేశ్వర మందిరంలో సన్నిధానం

**వాస్తవం : ఆందోల్**

ప్రతి ఏడు మాదిరిగానే ఈ ఏడు కూడా జోగిపేట పట్టణంలోని శివ స్వాములకు జోగిపేట ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పట్లూరి శివ శేఖర్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో రోజువారి అన్న ప్రసాదం కొరకు సరకులు పంపిణీ చేశారు. ప్రతి ఏడు శివమాలలు ధరించిన శివ స్వాములు ఆనవాయితీగా శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో సన్నిధానం ఏర్పాటు చేసుకోవడం పరిపాటిగా మారింది గత దశాబ్ద కాలంగా ఇది కొనసాగుతుంది. అప్పటినుండి జోగిపేట ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పట్లూరి శివశేఖర్ కుటుంబ సభ్యులు వారికి సరుకులు అందించడం ఆనవాహితిగా వస్తుంది. ఈ ఏడు కూడా అది ఆచరణలో ఉంచడం కోసం శేఖర్ కుటుంబ సభ్యులు శివ స్వాములను సంప్రదించి వారికి సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్లూరి శివ శేఖర్ కుటుంబ సభ్యులు, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పి నారాయణ డి బి నాగభూషణం,రామా గౌడ్, మల్లికార్జున్ గుప్తా,చాపల వెంకటేశం,బిర్లా శంకర్, డాకూరి అశోక్,ఊస నాగరాజు,ఆకుల శంకర్, శివ స్వాములు పాల్గొన్నారు.

### మంథనిలో తిరిగి ప్రారంభమైన

# ఆధార్ సేవా కేంద్రం

**సద్వినియోగం చేసుకోవాలని ఆపరేటర్ విన్నపం**

**వాస్తవం : మంథని**




మంథని మండల కేంద్రంలోని రాఘవులనగర్ (బస్టాండ్ ఎదురుగా ఉన్న లైన్)లో గతంలో నిలిచి పోయిన ఆధార్ సేవా కేంద్రం తిరిగి ప్రారంభమైంది. తెలంగాణ గ్రామీణ బ్యాంక్ (సూరయ్య పల్లి శాఖ) ఆధ్వర్యం లో నడుస్తున్న ఈ కేంద్రాన్ని, నూతన ఆధార్ కిట్‌తో పునరుద్ధరించినట్లు ఆపరేటర్ సొక్కుల శ్రీకాంత్ తెలి పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏ దాది సెప్టెంబర్ నుండి నిలిచిపోయిన సేవలు ఇప్పుడు అందుబాటులోకి వచ్చాయని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం నిబంధనల ప్రకారం 10 ఏళ్ల దాటినఆధా ర్ కార్డులను తప్పనిసరిగా అప్‌డేట్ (డాక్యుమెంట్ అ ప్డేట్) చేసుకోవాలని,అలాగే చిరునామా,ఫోన్ నంబర్ మార్పులు,బయోమెట్రిక్ అప్‌డేట్ వంటి సేవల కోసం మంథని, చుట్టుపక్కల గ్రామ ప్రజలు ఈ కేంద్రాన్ని సంప్రదించాలని కోరారు.

# అండర్-14లో అదరగొట్టిన చిచ్చర పిడుగులు

### పాఠశాల ఆటల్లో రాష్ట్రస్థాయి "నెట్ బాల్ "పోటీలకు ఎంపికైన మందమర్రి విద్యార్థులు

**వాస్తవం : మందమర్రి**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణానికి చెందిన ఆరో తరగతి విద్యార్థులు ఆటల్లో అదరగొట్టారు. మంగళవారం కొమురం భీమ్ జిల్లాలో జనవరి 6న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థాయి నెట్ బాల్ పోటీలు నిర్వహించగా.. మంచిర్యాల జిల్లా జట్టు తరపున నెట్ బాల్ ఆడిన మందమర్రి పట్టణానికి చెందిన "హైదరాబాద్ కృష్ణవేణి" టాలెంట్ పాఠశాల విద్యార్థులు ఆరవ తరగతి కి చెందిన 1.రాంటెంకి అశ్వద్, 2.బెల్లం మనస్విలు అత్యంత ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలకు ఎంపిక అయ్యారు. ఈ పోటీలు ఈ నెల 16,17, 18వ,తేదీలలో ఖమ్మం జిల్లాలో నిర్వహిస్తారని తెలియజేశారు. ఈ ఇరువురిని పట్టణానికి చెందిన సీ.ఐ శశిధర్ రెడ్డి, ఎస్సై.రాజ శేఖర్ లు శాలువ కప్పి సన్మానించారు,ఈ సందర్భంగా..వారు మాట్లాడుతూ..ప్రతి పాఠశాలలో చదువుతో పాటు,క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. క్రీడల వల్ల మానసికంగా,ఫిజికల్ ఫిట్ నెస్‌తో పాటు,స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగ అవకాశాలు ఉంటాయని వారు సూచించారు, పాఠశాల డైరెక్టర్ రాం వేణు మాట్లాడుతూ.. నేడు విద్యార్థులు ఆడుకోవడానికి మైదానమే లేని పాఠశాలలను నిర్వహిస్తూ.. విద్యార్థుల్ని శారీరక వికలాంగులను చేస్తూ.. కేవలం చదువే లక్ష్యంగా.. విద్యార్థుల్ని టార్చర్ చేస్తూ.. విద్యార్థుల్ని మిషన్లుగా తయారు చేస్తూ.. విద్యార్థులపై మానసిక ఒత్తిడి పెంచి, విద్యార్థుల్ని మార్కుల వెంట పయనింపజేస్తున్న తరుణంలో.. పిల్లల్ని శారీరకంగా, మానసికంగా అన్ని కోణాలలో ముందు ఉంచాలనే ఆలోచనతో..విశాలమైన ఆటస్థలంలో.. గత కొంతకాలంగా.. మా కృష్ణవేణి పాఠశాలలో చదువుతో పాటు..క్రీడలలో ప్రత్యేకంగా శిక్షణ ఇస్తున్నామని,మా పాఠశాలలో..క్రికెట్,అర్చరి,నెట్ బాల్,ఖో ఖో ఇంకా అథ్లెటిక్స్‌లో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో,పాఠశాల ప్రిన్సిపాల్ గుణవతి,ఉపాధ్యాయ బృందం తిరుమల,బద్రి,పి ఈ టి గణేష్,వెంకటస్వామి,కృష్ణమోహన్,సదానందం,వెంకటేశ్వర్లు, శ్రీజ, షరీనా,శివాని స్పందన అదేవిధంగా..తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.



# బిఎల్‌ఓలు క్షేత్రస్థాయిలో పరిశీలించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

### చందుర్తి తహసీల్ కార్యాలయంలో సమావేశం

**వాస్తవం: చందుర్తి**

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ఓటర్ జాబితా తో బూత్ లెవెల్ అధికారులు తమ పరిధిలోని ఇంటింటికి వెళ్లి పరిశీలించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సర్ ప్రక్రియ తదితర అంశాలపై చందుర్తి తహసీల్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులు, సూపర్ వైజర్ లు,, బిఎల్ఓలతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ....ఎస్ఎస్ఆర్ 2025 జాబితాలో 40 ఏళ్ళ కంటే ఎక్కువ వయస్సు ఉన్న వారిని ఎస్ఐఆర్ 2002 జాబితాతో మ్యాపింగ్ బూత్ స్థాయిలో పూర్తి చేయాలని, రెండు జాబితాలో ఉన్న కామన్ వ్యక్తులకు ఎస్ఐఆర్ 2025 వర్తించదని తెలిపారు. ఎస్ఐఆర్ నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్ఐఆర్ డేటాను 2025 ఎస్ఎస్ఆర్ డేటా తో పోల్చి చూసుకోవాలని ఈ రెండుజాబితాలో కామన్‌గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్ర స్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని తెలిపారు.





### మినీ స్టేడియం నిర్మాణ స్థల పరిశీలన

చందుర్తి మండలంలోని మూడపల్లిలో మినీ స్టేడియం నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పరిశీలించారు. మొత్తం ఎన్ని ఎకరాలు కేటాయించారని అధికారులను ఆరా తీయగా, మొత్తం ఆరు ఎకరాలు కేటాయించారని అదనపు కలెక్టర్ దృష్టికి అధికారులు తీసుకువెళ్ళారు. ఈ పరిశీలనలో చందుర్తి తహసీల్దార్ భూపతి, తదితరులు పాల్గొన్నారు.

# నా భార్య నుంచి రక్షణ కల్పించండి

### ప్రాణ భయం ఉందని భర్త రాజ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేస్తున్న వైనం

వాస్తవం : గోదావరిఖని ఆర్సీ

గోదావరిఖని విఠల్ నగర్‌కు చెందిన సుఖాసి రాజ్ కుమార్‌కి తేదీ 10.11.2021 రోజున సోటాల శ్వేత అనే అమ్మాయితో వివాహం జరిగింది. ఈ నేపథ్యంలో పెళ్లయిన కొద్ది రోజులకి తన భార్య అసలు విషయం బయట పడిందని తన భార్య శ్వేతకి ఇదివరకే ప్రేమలో ఉన్న తన మాజీ ప్రియుడైనటువంటి ఓ వ్యక్తితో ప్రేమా వ్యవహారం కొనసాగిస్తోందని తెలిసి తీవ్ర ఆవేదనకు గురయ్యానని తన బాధ వ్యక్తం చేశాడు తన నుంచి విడిపోయిన భార్య శ్వేత మాజీ ప్రియుడితో కలిసి భర్త రాజ్ కుమార్‌తో పాటు తన కుటుంబ సభ్యుల పై కూడా అక్రమ కేసులు పెట్టి,రూ.15 లక్షల రూపాయలు, ఆభరణాలు తిరిగి ఇవ్వాలని నన్ను నా కుటుంబాన్ని మానసికంగా ఇబ్బంది గురి చేసిందని చెప్పుకొచ్చాడు .ఇంకా ఒక రోజున 10/11/2025 రాత్రి 02:3 0 నిమిషాలకు తన ఉంటున్న ఇంటిపై ఏపీ 24 ఏవి 4642 నంబర్ గల ద్విచక్ర వాహనం పై,వచ్చి అత్యంత పాశవికంగా,బీర్ సీసాలతో దాడి కూడా చేయించారని, మీడియాతో రాజ్ కుమార్ చెప్పుకోవడం జరిగింది. ఇవన్నీ చూస్తూ,విసుగు చెందిన,రాజ్ కుమార్ పోలీసు వారిని ఆశ్రయించి కేసు పెట్టడం జరిగిందని.దానికి పోలీసు వారు సానుకూలంగా స్పందించి కేసు దర్యాప్తు చేస్తున్నారని చెప్పడం జరిగింది.అలాగే నాలాగా ఇంకెవరు మోసపోవద్దని నాకు నా కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు పోలీసు వారు మీడియా వారు నాకు సపోర్ట్‌గా నిలవాలని మీడియా పూర్వకంగా సుఖాసి రాజ్ కుమార్ చెప్పుకొచ్చాడు.అలాగే పోలీసు వారు తన భార్య ఆమె ప్రియ నుండి నాకు నా కుటుంబానికి తగిన రక్షణ కల్పించాలని కోరారు.



## కోదాడ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయం

వాస్తవం : కోదాడ



కోదాడ మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని కో దాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు నిరుపేదల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందని తెలిపారు గృహలక్ష్మి గ్యాస్ సబ్సిడీ, ఇందిరమ్మ ఇండ్లు ,కళ్యాణ లక్ష్మి రైతులకు సబ్సిడీ రు ణాలు సన్న వడ్లపై బోనస్ ధాన్యం కొనుగోలు బోనస్ పిచ్చి రైతులను ఆదుకుందని తెలిపారు. రాబోవు రోజుల్లో తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కోదాడ శాసన సభ్యురాలు నల మాద పద్మావతి రెడ్డి పూర్తి సహాయ సహకారంతో మున్సిపాలిటీలోని అన్ని ప్రాంతాలు అభివృద్ధి పనులు చేపడతామన్నారు.

# విద్యా ప్రమాణాలు పెంచేందుకు దృష్టి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
### 23 కనీస విద్యా ప్రమాణాల పై మాక్ టెస్ట్
### ఉన్నత పాఠశాలలో 6వ తరగతి,7వ తరగతి విద్యార్థుల బేసిక్స్ పై స్పెషల్ క్లాస్

వాస్తవం : పెద్దపల్లి జిల్లా ప్రతినిధి



గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ విద్యాశాఖ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,పాఠశాలలో విద్యా నాణ్యత పెంపొందించేందుకు మండల విద్యాశాఖ అధికారి,కాంప్లెక్స్ హెడ్ మాస్టర్,విద్యా శాఖ జిల్లా ఉన్నతాధికారులు నిర్వహించే తనిఖీలు, తీసుకునే రివ్యూ వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు.పాఠశాలల తనిఖీ నిమిత్తం విద్యా శాఖ ఉన్నతాధికారులు వీక్లీ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని,ప్రతి మండలంలో నిర్దేశించుకున్న లక్ష్యం ప్రకారం పాఠశాలల తనిఖీలను ప్రతి అధికారి కనీసం 80 శాతం పూర్తి చేయాలని అన్నారు. ప్రతి పాఠశాల తనిఖీ నాణ్యతతో ఉండాలని,చెక్ లిస్ట్ ప్రకారం ప్రతి అంశాన్ని పరిశీలించి పాఠశాల పర్యటన సంబంధించి రిపోర్టు తయారు చేయాలని కలెక్టర్ తెలిపారు.ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు ఉండే విధంగా కృషి చేయాలని,పిల్లలు ప్రస్తుత విద్యా ప్రమాణాల స్థితిగతులను సరిగ్గా నమోదు చేయాలని అన్నారు .విద్యా ప్రమాణాలు సరిగ్గా లేకున్నా అంతా బాగుందని చూపెట్టేందుకు తప్పుడు వివరాలు ఇవ్వవద్దని అన్నారు. ప్రాథమిక విద్య మిడ్ లైన్ చెకింగ్ లో పెద్దపల్లి జిల్లా ప్రస్తుతం 17వ స్థానంలో ఉందని,తెలుగు రాయడం,చదవడంలో విద్యార్థులు చాలా వెనుకబడి ఉన్నారని,క్షేత్ర స్థాయి పర్యటన సందర్భంగా అధికారులు ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకొని పాఠశాల సిబ్బందికి తగు సూచనలు జారీ చేయాలని అన్నారు. జనవరి 31,ఫిబ్రవరి 5,ఫిబ్రవరి 23 నాడు 3 సార్లు ప్రాథమిక స్థాయి విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాల పై మాక్ టెస్ట్ నిర్వహించాలని,ప్రతి పరీక్షకు విద్యార్థులలో ఇంప్రూవ్మెంట్ ఉండే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. బట్టి పద్ధతులలో కాకుండా పిల్లలకు విషయ పరిజ్ఞానం అందేలా పిల్లలను ఇంటరాక్ట్ చేస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధన జరగాలని అన్నారు. పాఠశాలల తనిఖీకి సమయంలో అధికారులు ప్రతి తరగతి గదిలో కనీసం 3 విద్యార్థుల ప్రమాణాలను ర్యాండం గా చెక్ చేయాలని అన్నారు. గణితం ప్రమాణాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు. తరగతి గదిలో ప్రతి రోజు గంట నుంచి రెండు గంటల వరకు పిల్లల రీడింగ్ స్కిల్స్,గ్రహణ శక్తి పెంచే విధంగా కార్యాచరణ చేపట్టాలని అన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 6 నుంచి 7వ తరగతి చదివే విద్యార్థులకు బేసిక్స్ దృఢంగా ఉండాలే ప్రతిరోజు గంట సమయం స్పెషల్ క్లాస్ ఏర్పాటు చేయాలని అన్నారు. 8వ తరగతి,9వ తరగతి విద్యార్థులపై సైతం శ్రద్ధ వహిస్తూ వారికి విషయ పరిజ్ఞానం సరిగ్గా అందేలా చూడాలని అన్నారు. ప్రతి ఉన్నత పాఠశాలలో సంక్రాంతి కంటే ముందు 10వ తరగతి సిలబస్ పూర్తి చేయాలని అన్నారు. 10వ తరగతి విద్యార్థులకు స్పెషల్ క్లాస్ నిర్వహించాలని అన్నారు. పాఠశాలలో పిల్లలకు మెరుగైన పద్ధతిలో విద్యా బోధన అందించాలని,పాఠ్యాంశాలు పిల్లలకు అర్థమయ్యే విధంగా చూడాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలలో ఉపాధ్యాయుల క్లాసెస్ ను రెగ్యులర్ గా హెడ్ మాస్టర్ లు వినాలని కలెక్టర్ సూచించారు. స్కూల్ పిల్లలకు లైబ్రరీ పీరియడ్ తప్పనిసరిగా ఉండేలా చూడాలని అన్నారు. పాఠశాలలో విద్యార్థులు,ఉపాధ్యాయులు హాజరు ఎఫ్.ఆర్.ఎస్ నమోదు అయ్యేలా చూడాలని అన్నారు. పాఠశాల సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు యూ.ఐ.డి.సి లో నమోదు చేయాలని అన్నారు. పీఎం శ్రీ పథకానికి ఎంపికైన 16 పాఠశాలలకు సంబంధించి 88 లక్షల నిధులు అందుబాటులో ఉన్నాయని,నిబంధనల ప్రకారం ఈ నిధులను హెడ్ మాస్టర్ లు జనవరి 26 నాటికి వినియోగించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు నూతనంగా అందించిన కంప్యూటర్లను వినియోగించాలని,ఉన్నత తరగతి విద్యార్థులకు కంప్యూటర్ నాలెడ్జ్ అందే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలలో పాత సామాన్లు,స్టోరేజ్ వస్తువులను పూర్తి స్థాయిలో తొలగించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి శారద,అకాడమిక్ మానిటరింగ్ అధికారులు పిఎం. షేక్,మల్లేశం,జిసిడిఓ కవిత,మండల విద్యా ధికారులు,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు,సంబంధిత అధికారులు,పాల్గొన్నారు.


# వేం నరేందర్ రెడ్డిని కలిసిన స్వర్ణకార సంఘ నాయకులు

వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ

పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆ ధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారు లు (ప్రజా వ్యవహారాల) వేం నరేందర్ రెడ్డిని వారి నివాసంలో తెలంగాణ రాష్ట్ర స్వర్ణకార సంఘం అధ్యక్ష లు విజుమూరి రాఘవాచారి,పెద్దపల్లి పట్టణ వెండి బం గారు వర్తక సంఘం అధ్యక్షులు రంగు శ్రీనివాస్, ప్రధా న కార్యదర్శి దేవరకొండ రాజు,మర్యాదపూర్వకంగా కలి సి పుష్పగుచ్ఛాలతో, శాలువాలతో సత్కరించడం జరిగి ంది. అనంతరం వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ స్వం కారుల అభ్యున్నతికి,అభివృద్ధికి తాము తోడ్పడుతామని హామీ ఇచ్చి త్వరలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ నుముల రేవంత్ రెడ్డి తో ముఖాముఖి ఏర్పాటు చేస్తాన



ని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వడ్ల హనుమాన్లు,కందుకూరి పూర్ణాచారి,కందుకూరి పెద్దన్న, పెద్దపల్లి బులియన్ సంఘం గౌరవాధ్యక్షులు కాసర్ల నరసింహ చారి,కోశాధికారి బాణాల లక్ష్మణ్,సిరికొండ వేణు, ఉపాధ్యక్షులు రంగు శ్రీనివాస్, కార్యనిర్వాహక కా ర్యదర్శి కట్ట సంజీవ్,ఉపాధ్యక్షులు దేవరకొండ చంద్రమౌ ళి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలి

వాస్తవం : సిరిసిల్ల

ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటిం చాలని,హెల్మెట్,సీట్ బెల్ట్ తప్పనిసరిగా ఉపయోగిం చాలని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ టి పర్షారా ములు అన్నారు. తెలంగాణ న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ ఆదేశాలతో, జిల్లా న్యాయ సేవాధికర సంస్థ ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవాధికర సంస్థ అధ్య క్షురాలు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి నీరజ సూచ నల మేరకు సీనియర్ సివిల్ జడ్జి, కార్యదర్శి, పి లక్ష్మణ చారి సమన్వయంతో రోడ్డు భద్రత వారోత్స వాలలో భాగంగా రోడ్డు సురక్ష అభియాన్‌ఉ2026 పైన గురు వారం సిరిసిల్ల పట్టణంలోని విద్యానగర్ చౌరస్తాలో జిల్లా రవాణా శాఖ, ట్రాఫిక్ పోలీసులతో సంయుక్తంగా




అవగాహన ర్యాలీని నిర్వహించారు. మొబైల్ ఫోన్ వాడు తూ వాహనం నడపకూడదని, రోడ్డు ప్రమాదాల ద్వారా అమూల్యమైన ప్రాణ నష్టం జరగకుండా ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అ ధికారి వి లక్ష్మణ్, సిరిసిల్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు జూపెల్లి శ్రీనివాసరావు, ఆర్టీఏ సభ్యులుసంగీతం శ్రీనాథ్, ట్రాఫిక్ ఎస్ఐ దిలీప్, లోక్ అదాలత్ సభ్యులు చింతోజు భాస్కర్, న్యాయవాదులు ఆడెపు వేణు,కడగండ్ల తిరుపతి, రాగుల కరుణాకర్ పాల్గొన్నారు.

# ఎరువుల పంపిణీలో ఇబ్బందులు రావద్దు

**జిల్లాలో కొరత లేదు**

**యూరియా పంపిణీ, ఇతర అంశాల పరిశీలనకు జిల్లా, మండల టాస్క్ ఫోర్స్ టీమ్ ఏర్పాటు**

**జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఎరువుల కొరత లేదని, పంపిణీలో ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశిం చారు.యూరియా పంపిణీ,ఇతర అంశాల పరిశీలన, జిల్లా, మండల టాస్క్ ఫోర్స్ టీమ్ ఏర్పాటు తదితర అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి గురువారం జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, జిల్లాఎస్పీ మహేష్ బి గితే తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వ హించారు.ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ. జిల్లాలో మొత్తం 1,87,000 ఎకరాల్లో వి విధ పంటల సాగు అవుతున్నాయని,దాని కి 21 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమని తెలిపారు. ఇప్పటిదాకా 13 వేల మెట్రిక్ టన్నుల యూరియా విక్ర యాలు జరిగాయని వెల్లడించారు. ఇంకా రెండు వేల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. యూ రియా ఇబ్బందులు రాకుండా సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని ఆపేరల పార్కులో నిల్వ చేశామని వెల్లడించారు. పంటల సాగుకు అనుగుణంగా ఎరువులు తెప్పి స్తున్నామని వివరించారు. పీ ఏ సీ ఎస్, ఐకేపీ, డీసీఎంఎస్, ప్రైవేట్ ఫెర్టిలైజర్ డీలర్లు ఈపాస్ యంత్రాల ద్వారానే ఎరు వులు విక్రయించాలని,రిజిస్టర్లలో పట్టాదా రు పాసుపుస్తకం రైతుల వివరాలు నమో దు చేయాలని ఆదేశించారు. పీఏసీఎస్ ల వద్ద రైతుల కోసం షామియానా ఏర్పా టు చేయాలని,తాగునీటి వసతి కల్పించా లని ఆదేశించారు. టాస్క్ ఫోర్స్ టీమ్ లు తనిఖీ చేయాలిజిల్లాలో ఎరువుల పంపిణీ, నిలువలు తదితర అంశాలను టాస్క్ ఫో ర్స్ టీమ్ లు తనిఖీ చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. మండల, జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ టీం లు ఏర్పాటు చేస్తున్నామని, జిల్లా స్థాయి టీమ్ లో కలెక్టర్,ఎస్పీ,అదనపు కలెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారి,జిల్లా సహకార అధికారి,డి ఆర్ డి ఓ,మార్క్ ఫెడ్ డిఎం




తదితరులు ఉంటారని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు. అలాగే మండల స్థాయిలో టాస్క్ ఫోర్స్ టీమ్‌లో తహసిల్దార్, మండ ల వ్యవసాయ అధికారి, ఎస్ హెచ్ ఓ ఉంటారని వెల్లడించారు మండల స్థాయి టాస్క్ ఫోర్స్ టీం తమ పరిధిలోని రెండు షాపులను రోజూ తనిఖీ చేయాలని సూ చించారు.ఆయా షాపులలో ఉదయం స్టా క్ నిలువలు,రాత్రి స్టాక్ నిలువల రిజిస్టర్లు తనిఖీ చేయాలని ప్రస్తుతం రిజిస్టర్‌లో సా ్టక్ నిలువలు దుకాణంలో నిలువలు పరిశీ లించాలని ఆదేశించారు. ఏమైనా తేడాలు ఉంటే మండల వ్యవసాయ అధికారి ద్వా రా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావా లని సూచించారు.ఎరువుల దుకాణాల వ ద్ద రద్దీని నియంత్రించాలని,ఎరువుల కొర త ఉందని చేసే అసత్య ప్రచారాలను ని యంత్రించాలని సూచించారు.ఎరువులు వ్యవసాయానికి వినియోగించేలా చూడా లని,పక్కదారి పట్టించి ఇతర అవసరాల కు వాడకుండా పర్యవేక్షించాలని టాస్క్ ఫోర్స్ టీంలకు ఎస్పీ మహేష్ బి గితే సూచించారు. అనవసర ఆందోళనలు, అసత్య ప్రచారాలు చేసే వారిపై దృష్టి సా రించాలని ఆదేశించారు. సరైన లైసెన్స్ లేకుండా ఎరువుల విక్రయాలు, నకిలీ యూరియా విక్రయాల పై దృష్టి సారిం చాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరె న్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్,డీఆర్ డీఓ గీత,జిల్లా వ్యవసా య అధికారి అఫ్జల్ బేగం,జిల్లా సహకార అధికారి రామకృష్ణ,పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నూతన సర్పంచ్‌లకు సన్మానం



వాస్తవం : కోనరావుపేట

యూత్ కాంగ్రెస్ వేములవాడ నియోజకవర్గం ఇంచార్జి న్యాత నవీన్ ఆధ్వర్యంలో కోనరావుపేట మండలంలోని నూతన సర్పంచ్‌లను బుధవారం ఘనంగా సన్మానించారు.విజేతలను యూత్ కాంగ్రెస్ అభినందించారు.గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించేందుకు నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు గొప్ప అవకాశం లభించిందని, ప్రభుత్వం అందించే సహకారంతో ప్రతి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని న్యాత నవీన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మేత నవీన్ కోనరావుపేట మండలంలోని మామిడిపల్లి, బావుసాయిపేట, లచ్చపేట తండా, కోనరావుపేట, ఎగ్లాస్ పూర్, మల్కాపేట, మర్తనపేట, రామన్నపేట, నాగారం, అజ్మీర తండా గ్రామాల్లో పర్యటించారు.గెలిచిన సర్పంచ్‌లకు శుభాకాంక్షలు తెలుపుతూ,వారి గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై చర్చించారు. అనంతరం న్యాత నవీన్ మాట్లాడుతూ..ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నాయకత్వంలో నియోజకవర్గంలోని పల్లెలన్నీ అభివృద్ధిలో పోటీ పడాలని ఆకాంక్షించారు. ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని, మౌలిక సదుపాయాల కల్పనకు నిధుల కొరత లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. గ్రామాభివృద్ధిలో యువత భాగస్వామ్యం కీలకమని,ప్రజాప్రతినిధులతో కలిసి యువజన కాంగ్రెస్ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బండి ప్రభాకర్,యువ నేత దినేష్ గౌడ్,సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ నవీన్,వినయ్,పెంట శ్రీకాంత్, సందేల శేషి,వెంకటేష్,బాబు,అష్షు,యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీ అధ్యక్షులకు

# నియామక పత్రాల అందజేత



వాస్తవం : కోదాడ

కోదాడ నియోజకవర్గం ముస్లిం మైనారిటీ అధ్యక్షులు బా జాన్ ఆధ్వర్యంలో టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మానా రాయణ రెడ్డి చేతుల మీదుగా నడిగూడెం మండలం వల్లాపురం గ్రామానికి చెందిన లాల్ పాషా, కోదాడ మండలం కాపుగల్లు గ్రామానికి చెందిన షేక్ సైదాబాబు ముస్లిం మైనారిటీ ఉపాధ్యక్షులుగా గురువారం నియామక పత్రం అందచేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో కోదాడ మండల ముస్లిం మైనారిటీ అధ్యక్షులు ఖలీల్, కోదాడ టౌన్ ఉపాధ్యక్షులు ఆలీ, కోదాడ టౌన్ నాయకులు ఫిరోజ్ కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని 17 వార్డు అధ్యక్షుడు దాదావలి, నాసర్ లతీఫ్ లాల్ పాషా గాలిబ్ కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన

# ఆర్.జి-త్రీ జి.యం



వాస్తవం : రామగిరి

పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ను గురువారం నూతనంగా బాధ్యతలను స్వీకరించిన రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ ఎస్.మధుసూదన్ మర్యాదపూర్వకంగా కలిసి వారికి పుష్పగుచ్చాన్ని అందజేసి పరిచయం చేసుకున్నారు.సింగరేణి సంస్థ రామగుండం-3 ఏరియా బొగ్గు ఉత్పత్తి,రవాణా వివరాలను వారికి తెలియజేసి,ఏరియాలోని వివిధ గనుల విస్తరణలో భాగంగా భూసేకరణ కోసం సహాయ సహకారాలను అందించాలని వారిని కోరారు.అనంతరం ఎస్.డి.సి. బాణోత్ రాములు ను మర్యాద పూర్వకంగా కలిసి పరిచయం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎస్టేట్స్ మేనేజర్ కె.ఐలయ్య,జూనియర్ ఎస్టేట్స్ అధికారి మణిదీప్ రెడ్డి,పాల్గొన్నారు.

## క్రికెట్ టీం సభ్యులకు టీషర్ట్స్ బహూకరణ



వాస్తవం : మంథని

మంథని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం మంథని స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో గోదావరిఖనిలో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్‌కు రామగిరి మండల స్వర్ణకార సంఘం క్రికెట్ టీంకి.... మంథని స్వర్ణకార సంఘ సభ్యుడు కందుకూరి రాంమూర్తి రామగిరి మండల స్వర్ణకార క్రికెట్ టీం వారికి టీ షర్ట్స్ బహుకరించారు.ఈ కార్యక్రమంములో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఐలి ప్రసాద్,వోడ్నాల శ్రీనివాస్,కుడుదుల వెంకన్న,మంథని సత్యం,బండారి ప్రసాద్,వంగల తిరుమలేష్,మామ నూరి రాజు,అక్కపాక సదయ్య,కొయ్యల దేవేందర్,బూడిద రంజిత్,పొయిల సుమన్ తోపాటు కాంగ్రెస్ పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు బానిసలై భవిష్యత్‌ను పాడుచేసుకోవద్దు

## డ్రగ్స్,గంజాయి నిర్మూలనకు కృషిచేయాలి

## పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి

వాస్తవం : గోదావరిఖనిటౌన్

విద్యార్థులు చెడు వ్యసనాలకులోను కాకుండా చదువుపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యలను చేరుకోవాలని పెద్దపల్లి డిసిపి బి రామ్ రెడ్డి సూచించారు.పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ రూల్స్, సైబర్ క్రైమ్స్, మత్తు పదార్థాల వలన కలుగు అనర్ధాల పై అవగాహన లో భాగంగా - సే నో టూ డ్రగ్స్ అనే నినాదంతో గురువారం అంతర్గం పోలీస్ స్టేషన్ పరిధిలోని టిటిఎస్ అంతర్గం రామాలయం గ్రౌండ్ లో అంతర్గం పోలీస్ ఆధ్వర్యంలో గంజాయి మత్తుపదార్థాల నియంత్రణ, సైబర్ క్రైమ్స్, ట్రాఫిక్ రూల్స్, రోడ్డు సేఫ్టీ పై ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి గోదావరిఖని ఏసీపీ ఎం రమేష్ గముఖ్యఅతిథిగా హాజరై ప్రజలతో విద్యార్థులతో మాట్లాడుతూ...విద్యార్థి దశ నుండే విద్యార్థులు ఉన్నత లక్ష్యలను ఎంచుకొని లక్ష సాధన దిశగా అడుగులు వేయాలని, విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని, మత్తు పదార్థాలైన గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు తీసుకుంటే భవిష్యత్తు అంధకారం అవుతుందని సూచించారు. కష్టపడి చదివి ఉన్నత లక్ష్యలకు చేరుకుని తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తేవాలని సూచించారు.యువత మత్తు పదార్థాలకు దూరంగా వుండాలని వీటి వినియోగం వలన తమ జీవితాలను అంధకారం చేసుకోవడంతో పాటు, ఆరోగ్య, ఆర్థిక పరంగా చాలా నష్టపోతారని, ముఖ్యంగా మీ కోసం జీవించే తల్లిదండ్రుల సంతోషాన్ని దూరం చేస్తారని, మీ గ్రామాలలో,మీ చుట్టు ప్రక్కల ప్రాంతంలో ఎక్కడైనా గంజాయి,ఇతర మత్తు పదార్థాలు ఎవరైనా మత్తు పదార్థాలు వినియోగిస్తున్న, విక్రయిస్తున్న తక్షణమే స్థానిక పోలీసులకు, నార్కోటిక్ విభాగం 1908 నంబర్ కు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యం వుంచబడుతుందని డీసీపీ తెలిపారు. సైబర్ నేరాలపై డీసీపీ మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో నేర గాళ్ళు టెక్నాలజీ వినియోగించుకొని నేరాలకు పాల్పడుతున్నారని, గుర్తు తెలియని వ్యక్తుల నుండి మీ సెల్ ఫోన్లకు,ఈమెయిల్‌కు వచ్చే సందేశాల పట్ల అప్రమత్తం వుండాలని. తెలియని వెబ్ సైట్లలో మీ వ్యక్తిగత



సమాచారం, ఫోటోలను పోస్ట్ చేయవద్దని, ప్రధానం గుర్తు తెలియని వ్యక్తులతో ఆన్ లైన్ ద్వారా ఎలాంటి లావాదేవీలు జరపవద్దని, అలాగే పెట్టుబడులు పెట్టవద్దని డీసీపీ సూచించారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ కళాబృందం సభ్యులు రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ రూల్స్, సైబర్ క్రైమ్స్, మూఢనమ్మకాలు, గంజాయి వంటి మత్తుపదార్థాల వలన కలుగు అనర్థాలపై పాటల రూపంలో నాటకాల రూపంలో స్కిట్ చేసి ప్రజలలో అవగాహన చైతన్యం కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రామగుండం సిఐ ప్రవీణ్ కుమార్, అంతర్గం ఎస్ ఐ వెంకటేష్,300 మంది మండలం ప్రజలు, యువత,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మాయావతి జన్మదిన బహిరంగ సభను

# విజయవంతం చేయండి



వాస్తవం : మంచిర్యాల జిల్లా ప్రతినిధి

మంచిర్యాలలో మాయావతి జన్మదినం సందర్భంగా జన్ కళ్యాణ్ కారి దివస్ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఎస్పీ రాష్ట్ర కో ఆర్డినేటర్ అడ్వకేట్ నిషాని రామచంద్రం అన్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రం లోని నీలకంటేశ్వర్ హోస్పటల్లో జిల్లా అధ్యక్షులు ముల్కలరాజేంద్రప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో అయన ముఖ్య అతిథి గా పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. పార్టీకార్యకర్తల సమావేశం లో మున్సిపల్ ఎన్నికల్లో బీఎస్పీ అన్ని స్థానాలకు పోటీ చేస్తుందని ప్రకటించారు. టౌన్ కమిటీ లను వార్డ్ కమిటీ లను వేయాలని కోరారు. బహుజన ఉద్యమ బలోపేతం కోసం ప్రజల నుండి విరాళాలు సేకరించాలని కార్యకర్తల ను కోరారు.జనవరి 15 న బీఎస్పీ జాతీయ అధ్యక్షరాలు బెహన్ జీ మాయావతి గారి 70 వ జన్మదినశీ సందర్భంగా జోన్ స్థాయిలో నిర్మల్ జిల్లా కేంద్రం లో ఏర్పాటు చేసే జన్ కళ్యాణ్ కారి దివస్ బహిరంగ సభ కి మంచిర్యాల జిల్లా నుండి ఎక్కువ జన సమీకరణ చేయాలని కార్యకర్తలను కోరారు.ఈ కార్యక్రమం లో జోన్ ఇంచార్జ్ కాదసి రవీందర్,జిల్లా ఇంచార్జ్లు నాగుల కిరణ్ బాబు,దాగం శ్రీనివాస్ రామకృష్ణపూర్ పట్టణ అధ్యక్షులు బొల్లి నరేష్, గాజుల శంకర్, ఎం మాతిన్ ఖాన్, రహీం బాబా తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో అక్రమ వసూళ్లు

## సీతారాం ధూళిపాళ

వాస్తవం : రాజేంద్రనగర్

నాయకులమని చెప్పుకునే కొంతమంది అభివృద్ధి పనుల పేరుతో ప్రజల నుండి డబ్బులు వసూలు చేస్తున్నారని మణికొండ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ ఆరోపించారు. గురువారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు స్థానిక సమస్యల పరిష్కారానికి మీ సమస్య- మా బాధ్యత, ప్రజలతో- ప్రజల కోసం నినాదంతో కాలనీల లో పర్యటించారు. కిజ్రా ఎంక్లేవ్, హ్యాపీ హోం కాలనీ తోపాటు పరిసర ప్రాంతాల ప్రజలు బిఆర్ఎస్ నాయకులకు వారి సమస్యలను వెలిబుచ్చారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు మాట్లాడుతూ... డ్రైనేజీ లైన్లు, త్రాగునీటి పైపులైన్లు ఇతర ప్రజల అవసరాల కొరకు చేపట్టే పనులు ప్రభుత్వ ఖర్చుతో చేయాల్సి ఉంటుంది. కానీ కొంతమంది స్థానిక నాయకులు అధికారులకు తెలిసో తెలియకో డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. డబ్బులు ఇవ్వని వారిని వేధించడం జరుగుతుందన్నారు. నాణ్యత లోపాలతో డ్రైనేజీ లైన్లు, రోడ్ల నిర్మాణం చేపట్టడంతో గుంతలు ఏర్పడ్డాయి అన్నారు. స్పీడ్ బ్రేకర్లు




లేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. తాగునీటి సరఫరాను అర్ధరాత్రి సమయంలో వదలడం విడ్డూరంగా ఉందని వాపోయారు. తాగునీటి సరఫరాను ఉదయం సమయంలో కొనసాగించాలని డిమాండ్ చేశారు.స్థానిక సమస్యలను పలుమార్లు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లామని సీతారాం తెలిపారు. అయినా అధికారులు పట్టించుకోకపోవడం సిగ్గుచేటని అన్నారు. ప్రజలను చైతన్య పరుస్తూ సమస్యల పరిష్కారానికి అధికార యంత్రాంగం తో పోరాడుతామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కుంభగళ్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, ఉపేంద్ర నాథ్ రెడ్డి, అందే లక్ష్మణరావు, శ్రీకాంత్, కిరణ్, ఆరిఫ్, సుమనలిని, బిందు, తదితరులు పాల్గొన్నారు.

## దుబ్బ రాజన్న జాతర వాల్ పోస్టర్‌ని

# ఆవిష్కరించిన బండి సంజయ్ కుమార్

వాస్తవం : వేములవాడ

వేములవాడ మండలం నాగయ్య పల్లి గ్రామంలోని శ్రీ దుబ్బ రాజన్న ఆలయంలోఈ నెల 17, 18 తేదీల్లో నిర్వహించే జాతర మహోత్సవం వాల్ పోస్టర్‌ని కరీంనగర్ ఎంపీ, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ... దుబ్బ రాజన్న స్వామి ఆశీస్సులతో జాతర విజయవంతంగా జరగాలని ఆకాంక్షించారు. ప్రతి సంవత్సరం సంప్రదాయబద్ధంగా నిర్వహించే ఈ జాతర ఈ ప్రాంత ప్రజల భక్తి విశ్వాసాలకు ప్రతీకగా నిలుస్తోందని, భక్తులందరు స్వామి వారిని దర్శించుకుని పునీతులు కావాలని గ్రామ పెద్దలు



కోరారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉన్నందున ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పూజారి మాసం మల్లేశం, రొండి శేఖర్, బండి రజనీకాంత్, బండి రాజు, బండి చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

## మామిడి కుటుంబానికి 75కిలోల రైస్‌ను అందజేసిన టీవైజెఏజిల్లా నాయకులు



వాస్తవం : గోదావరిఖని

గోదావరిఖనిలో మామిడి కుమార్ సత్యం తండ్రి రాయలింగు స్వర్గస్తులైనారు వారి కుటుంబాన్ని తెలంగాణ యాదవ జర్నలిస్ట్ అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా తరపున గురువారం రోజున రాయలింగు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి సంతాపాన్ని తెలపడం జరిగింది.వారి కుటుంబానికి 75 కిలోల రైసు ఐదు లీటర్ల నూనె టీ వై జె ఏ ఉమ్మడి జిల్లా నుండి యాదవ సోదరులకు మన వంతు చిన్న సహాయంగా అందజేయడంజరిగింది. జిల్లా బాధ్యులు వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ఇవ్వాలని, ఎల్లవేళలా సహాయ సహకారాలు అందించాలని భగవంతున్ని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మ డి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గుండేటి సతీష్ యాద వ్, కార్యదర్శి కాల్వ రమేష్ యాదవ్, సహాయ కార్యదర్శి ఆవుల రాజేష్ యాదవ్, జిల్లా బాధ్యులు అనిల్ యాదవ్, మేకల సంతోష్ యాదవ్, మిక్కిలినేని శ్రీని వాస్ యాదవ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఎర్రగుంటపల్లి గ్రామంలో శ్రీ సమ్మక్క సారమ్మ నూతన కమిటీ



వాస్తవం : ధర్మారం

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం ఎర్రగుంటపల్లి గ్రామంలో శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర అంగరంగ వైభవంగా జరుగును ఇట్టి సమ్మక్క సారలమ్మ స్వయంగా మేడారం నుండి స్వయంగా ఎర్రగుంటపల్లి గ్రామంలో గుట్టపై వెలిచారని ప్రజల నమ్మకం ఇట్టి సమ్మక్క సారలమ్మ 28వ జాతరగా గ్రామస్తులు తెలిపారు సమ్మక్క సారలమ్మ జాతరకు చుట్టుపక్కల నుండి తండోపతండాలుగా ప్రజలు వచ్చి జాతరలో కోరిన కోరికలు తీరుస్తున్నారని భక్తుల నమ్మొచ్చు ఇట్టి జాతరకు చుట్టుపక్కల మండలాల నుండి తండోపతండాలుగా వచ్చి అమ్మవారి మొక్కులు సమర్పించుకుంటారు ఎర్రగుంటపల్లి గ్రామంలో నూతన శ్రీ సమ్మక్క సారలమ్మ కమిటీ గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగినది ఇట్టి కమిటీ నూతన చైర్మన్ ఎల్లాల చొక్కా రెడ్డి వైస్ చైర్మన్ ఆవుల లచ్చయ్య కమిటీ మెంబర్స్ కొడిచెర్ల రాజు చిప్ప నరేష్ చిప్ప రాజు దామర పెల్లి వెంకటేష్ దామరపల్లి చిన్న ముత్తయ్య దండవేని వెంకటేష్ సాయిల్ల చిన్న మల్లయ్య అల్లం సంపత్ ఎలువక బుచ్చయ్య చేపూరి రాజయ్య చేపూరి సత్తయ్య దేవి మల్లేశం దేవి రవి ఉట్ల రాజేశం ఇంజపురి బాబు గాజుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షలు
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190

# మూడో వార్డులో పర్యటించిన టిఆర్ఎస్ నాయకులు జిన్నా

## మూడోవాడ అభివృద్ధి నా ధ్యేయం,జిన్నా

**వాస్తవం : అందోల్**



అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని మూడో వార్డు లో టిఆర్ఎస్ నాయకులు జిన్నా విజయకుమార్ తన అనుచరులతో పర్యటించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా వార్డులో తన వంతు సహకారం అందిస్తున్నానని ప్రస్తుతం అదే సందర్భంగా వార్డులోని సమస్యలను తెలుసుకోవడానికి వచ్చినట్టు తెలిపారు.గత నాలుగు సంవత్సరాలుగా వార్డులోని ప్రజలకు ఆయా పండుగలకు సంబంధించిన గిఫ్టులు అందజేస్తు వారికి అందుబాటులో ఉంటున్నా నని అదే విధంగా ఈసారి జరిగే ఎన్నికల్లో నేను టిఆర్ఎస్ తరపునపోటీ చేయాలని ఆదేశిస్తే ఖచ్చితంగా పోటీ చేస్తానని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ విషయంలో వాడు ప్రజలు ఇప్పటికే నన్ను కోరుతున్నారని పేర్కొన్నారు. స్థానికంగా మూడో వార్డులోనే ఉంటున్నందున వారికి అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ పరిష్కారం దిశగా ఆలోచిస్తానని విజయకుమార్ తెలిపారు.

# పేదోడు కొనగలడా..అంత పెద్ద గుడ్డు

**సామాన్యులకు**
**దూ...రంగా సాగిపోతున్న**
**కోడిగుడ్డు, చికెన్ ధరలు**

**గుడ్డుకు 8 రూపాయలా..**
**చికెన్‌కు 320 రూపాయలంట**

**వాస్తవం : మందమర్రి (మోకనపల్లి బద్రి)**



మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో గత డిసెంబర్ మాసం నుండి కోడిగుడ్డు ,చికెన్ ధరలు విపరీతంగా పెరిగిపోయి సామాన్య, పేద ప్రజలకు అందనంత దూరానికి చేర్చేశారు. అసలే ..రానున్నది సమ్మక్క- సారలమ్మ జాతర , ఈ పండుగ సమయంలో కోడిగుడ్డు, చికెన్ ధరలు తగ్గనట్లయితే సామాన్య ,పేద వాళ్ళందరూ.. దేవతలకు మొక్కుబడులు చెల్లించగలరా..? అదేవిధంగా చిరు సంపాదన కలిగిన ఈ పేద, మధ్యతరగతి ప్రజలు గుడ్డుకు, చికెనుకు దూరమయ్యే ఆలోచన కనబడుతుంది. పేదవాడి సంపాదనకు అందుబాటులో ఉన్న వీటి ధరలు పెంచి ఆనందపడడం ఎంతవరకు సమంజసం అంటున్నారు పేద, మధ్యతరగతి కుటుంబాల ప్రజలు, పేదవాడి సంపాదన మాంసానికి వందలాది రూపా యలు చెల్లించే పరిస్థితి నేడు లేదు, పండుగ పూట ఇం ట్లోకి నిత్యవసర వస్తువులు కొనడానికే.. జీతం, జీవితం అంతంత మాత్రంగా ఆర్థిక పరిస్థితి ఉంది. అలాంటిది మూలిగే నక్క మీద తాటి పండు పడ్డట్టు కోడుగుడ్డు ,చికెన్ ధరలు పెంచి పేదవాడి నడ్డి విరచడం అంత మంచిది కాదని, సమాజంలో ఉన్న ప్రజలందరూ సమానంగా ఉండే విధంగా చూడాలని కోరారు.ఇప్పటికైనా.కోళ్ల ఫారం దారులు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేసి,పేదవాడి ఆర్థిక పరిస్థితిని వెక్కిరించే విధంగా ఉన్న చికెన్,కోడిగుడ్డు ధరలు తగ్గించి,పండుగ పూట పేదవాళ్లు పస్తులుండకుండా చూడాలని, పేద ,మధ్యతరగతి ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# ప్రజల భద్రత కోసం పోలీసులు వాహనాలు తనిఖీలు

**హత్నూర : వాస్తవం**





హత్నూర మండలం కాసాల 12వ వార్డు తెలంగాణ చౌరస్తా వద్ద నర్సాపూర్ సంగారెడ్డి వెళ్లే రహదారిలో ఎస్సై శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు గురువారం ఆకస్మిక వాహనాలు తనిఖీలు నిర్వహించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలని. డ్రైవింగ్ సమయంలో వాహన పత్రాలు వెంట ఉంచుకోవాలని పోలీస్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రజల రక్షణ కోసం ప్రధాన రహదారులు కూడళ్లలో వాహనాల తనిఖీలు నిర్వహించమన్నారు. ప్రజల భద్రతే తమ ప్రధాన లక్ష్యమని నేరాలను ఉల్లంఘనలను అరికట్టడానికి నిత్యం తనిఖీలు జరుగుతాయని తెలిపారు. చట్టబద్ధమైన పత్రాలు ఉన్నవారికి ఇబ్బంది కలగకుండా చూస్తున్నామని లైసెన్స్ రిజిస్ట్రేషన్ హెల్మెట్ సీట్ బెల్ట్ పరిశీలిస్తున్నామని మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మారుతి లక్ష్మణ్ శివకుమార్ పోలీస్ సిబ్బంది.

**ఐఎన్టియుసి ఆధ్వర్యంలో**

## నూతన జి.యం సుంకర మధుసూదన్‌కు సన్మానం



**వాస్తవం : రామగిరి**

ఆర్జీ త్రీ జి.యం గా నియామకమై విచ్చేసిన సుంకర మధుసూదన్ ను ఐఎన్టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జి.యం కు ఐఎన్టియుసి నాయకుల పరిచయం కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, ఐఎన్టియుసి ఎల్లప్పుడూ కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం పోరాటం చేస్తూనే సంస్థ అభివృద్ధికి సహకరిస్తోందని తెలిపారు.కార్మికుల సమస్యలను యాజమాన్యానికి శాంతియుతంగా, క్రమబద్ధంగా తెలియజేస్తూ పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.నూతనంగా బాధ్యతలు చేపట్టిన జి.యం సుంకర మధుసూదన్ నాయకత్వంలో సంస్థ మరింత అభివృద్ధి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్మికులు ఐక్యతతో,క్రమశిక్షణతో పనిచేస్తూ సంస్థకు మంచి పేరు తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

**విజేతలకు బహుమతులు అందజేసిన**

## కార్పొరేటర్ దేదీప్య విజయ్ రావు



**వాస్తవం : జూబ్లిహిల్స్**

తెలంగాణ రాష్ట్రం హైదరాబాదులోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం మధుర నగర్ లో ఆర్య వైశ్య సంఘం వారు ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీల కార్యక్రమానికి కమిటీ నిర్వాహకుల ఆహ్వాన మేరకు గురువారం ముఖ్యఅతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు వెంగళరావు నగర్ డివిజన్ కార్పొరేటర్ దేదీప్య విజయ్ రావు.సంఘం సభ్యులు రమణ,రాధిక,పద్మ అందరూ కలిసి దేదీప్య రావు ని శాలువాతో ఘనంగా సన్మానించారు.కమిటీ వాళ్ళతో కలిసి మహిళలు వేసిన ముగ్గులను పరిశీలించి ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులను కమిటీ వారి నిర్ణయంతో బహుమతుల ను ప్రకటించి అందజేశారు కార్పొరేటర్ విజయరావు.



# మచ్చలేని మనిషిగా బయటకి వచ్చా

**ధర్మం, కర్మ, దైవం,బాల్కొండ ప్రజల, నాయకుల ఆశీర్వాదమే**

**బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీ**

**నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి వెల్లడి**

**వాస్తవం : మోర్తాడ్**



నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్‌లోని ప్రజా నిలయ భవనంలో గురువారం రోజున ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి కార్యకర్తల సమక్షంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.తన వ్యక్తిగత ప్రయోజనాలను, ప్రజలకు చేస్తున్న వ్యక్తిగత సేవను దృష్టిలో పెట్టుకొని తనను అబాసపాలు చేయాలనే దురుద్దేశంతో,జిఎస్టిలో జీఎస్టీలో కొంతమంది అధికారులతో కుమ్మక్కై తనను ఇరికించి అప్రతిష్ట పాలు చేయాలనుకుని, తాను నమ్మిన ధర్మం, కర్మ ఫలితం, బాల్కొండ ప్రజల ఆశీర్వాదం, కాంగ్రెస్ నాయకుల, కార్యకర్తల అభిమానం, మిత్రపక్ష పార్టీలలోని కొందరు తనకు జీఎస్టీ కేసులో తాను నీతి నిజాయితీగా బయటకు వస్తానని, తనకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి ముందుగా తెలియజేశారు. రెండు మూడు రోజులుగా తనపై జిఎస్టి విచారణ జరుగుతున్న సందర్భంగా తనకు అండగా నిలిచిన ప్రజానీకానికి, పార్టీ శ్రేణులకు మరోసారి ధన్యవాదాలు తెలియజేశారు. కొంతమంది జీఎస్టీ అధికారుల అత్యుత్సాహం వల్ల, ఒక నేత కుట్ర పూరిత ఫలితంగా, జీఎస్టీ అధికారులకు తప్పుడు సమాచారం అందించి, తనను ఇరికించాలని చూసినప్పటికీ, హైదరాబాద్ జీఎస్టీ అధికారులు ఇచ్చిన సమయానికి ముందుగానే జిఎస్టి అధికారుల కార్యాలయానికి వెళ్లి, తనపై జిఎస్టి అధికారుల అడిగిన ప్రతి ప్రశ్నకు ధైర్యంగా క్లుప్తంగా వివరించడం జరిగిందని తెలిపారు. అయినప్పటికీ తనను రాత్రివేళ అరెస్టు చేయాలని, ప్రయత్నించినప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో 12 శాతం, మిగతా రాష్ట్రాలలో ఐదు శాతం జీఎస్టీని బస్సుల మీద యధావిధిగా కట్టినప్పటికీ, కాగా వారు మొత్తం మీద 12 శాతం జీఎస్టీ ఒత్తిడి తీసుకువచ్చి, దీనివల్ల 28 కోట్లు అదనంగా జీఎస్టీ చెల్లించాలని, తనపై తన సంస్థపై జిఎస్టి అధికారులు విచారణ చేపట్టారని, విచారణ సందర్భంగా వారికి అన్ని విధాల సహకరించినప్పటికీ, తనను ఏదో విధంగా అరెస్టు చేయాలని చూశారని, తదనంతరం కోర్టుకు వెళ్లేసరికి ఒక వ్యక్తిని కావాలని,ఎలాంటి చిన్న పాటి ఆధారాలు లేకుండా, ఇబ్బంది పెడుతూ ఇరికించాలని గ్రహించిన కోర్టు తనను అరెస్టు చేయొద్దని, తిరిగి ఇంటికి పంపించాలని తీర్పు నివ్వడం, ఇది తన ధర్మం, దైవ, కర్మ ఫలితం, బాల్కొండ ప్రజల, కాంగ్రెస్ పార్టీ నాయకుల, మిత్రపక్ష పార్టీల ఆధార అభిమానాలు, తనకు అండగా నిలిచిన వారి ఆశీర్వాదం వల్ల తనకు అనుకూలంగా తీర్పు రావడం జరిగిందన్నారు. తన ఆరెంజ్ ట్రావెల్స్ సంస్థ నిష్పక్ష పాతంగా, నిజాయితీగా ప్రభుత్వానికి చెల్లించాల్సిన జీఎస్టీ పన్నులను చెల్లించడం జరుగుతుందన్నారు. తన వ్యక్తిగత విషయమైనప్పటికీ, దీన్ని కాంగ్రెస్ రాజకీయానికి అంటగట్టి తనను ఇబ్బంది పాలు చేయాలని, కుట్ర చేసి ఇబ్బంది పెట్టేందుకు విచారణ జరిపించడం జరిగిందని ఆయన తెలియజేశారు.తనను జిఎస్టి అధికారులు విచారణ చేపడుతున్న సందర్భంగా టీ. న్యూస్, నమస్తే తెలంగాణ పత్రిక జర్నలిస్టులు తాను ఎక్కడికి వెళ్తే అక్కడికి వచ్చి,జిఎస్టి విషయాన్ని రాజకీయం చేయాలని చూసాయని ఆయన పేర్కొన్నారు. తన వ్యక్తిగత జీవితాన్ని, కాంగ్రెస్ పార్టీని అప్రతిష్ట పాలు చేయాలని చూశారని, కానీ అది వారి కుట్రల కు బెడిసి కొట్టడమే కాకుండా, వారు అనుకున్న రీతిలో సాధ్య పడలేదని, కోర్టు తీర్పు వెలువడించిన అనంతరం టీవీ ఛానల్ ను, పత్రికలు ఒకటి కూడా కనిపించకుండా మాయమయ్యారని ఆయన అన్నారు. కావాలని మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి గతంలోని తన పరిచయాలను అనుకూలంగా మార్చుకొని, వారి టీవీ ఛానల్ లలో, టిఆర్ఎస్ సోషల్ మీడియాలో, వాట్సాప్ లలో, ఇన్స్టా గ్రాములలో,ఫేస్బుక్లలో తప్పుడు ప్రచారం చేయించారని, కోర్టు తీర్పే వారందరికీ చెంపపెట్టుగా తిరిగి వారికే తగిలిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ పనులకు, ఇందిరమ్మ ఇండ్లకే కాకుండా, ప్రైవేట్ ఇళ్ల నిర్మాణదారులకు, ఇసుక అవసరం ఉన్న ప్రతి ఒక్కరికి తక్కువ ధరకే అందిస్తే, ఇది చూసి ఓర్వలేక వారి కళ్ళు మండి, ప్రజలలో ప్రతిష్ట కోల్పోతున్నామని ఆలోచనతో, ఇది జీర్ణించు కోలేక ఏదో ఒక దాంట్లో ఇరికించాలని ప్రయత్నించి తన ధర్మమే తన వైపు నిలిచిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు వేల లోపు ప్రతి ఒక్కరికి ఇసుక అందిస్తే, టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే 6వేలకు ఇసుక ట్రిప్పు అందించారని, ప్రశాంత్ రెడ్డికి దమ్ముంటే చర్చకు రావాలని ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి సవాల్ విసిరారు. ఇసుక మాఫియా ఎవరో, ప్రభుత్వ సొమ్మును కాజేసి, ప్రభుత్వానికి జీఎస్టీ కానీ, ఇతరత్రా పన్నులు ఇప్పటివరకు చెల్లించిన దాఖలాలు లేవన్నారు.మాజీ సీఎం కేసీఆర్ కూతురు కల్వకుంట్ల కవిత అసెంబ్లీ నిర్మాణంలోనూ, అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన నిర్మాణంలోనూ ఇంకా, ప్రతి అభివృద్ధి పనుల్లో ప్రశాంత్ రెడ్డి ప్రభుత్వానికి ఎలాంటి పన్నులు చెల్లించకుండా కోట్లాది రూపాయల సొమ్ము చేశారని ఆరోపించినప్పటికీ, ప్రశాంత్ రెడ్డికి బుద్ధి మారడం లేదన్నారు. బాల్కొండ నియోజకవర్గం లోని ఏర్గట్ల మండలంలో గల బట్టాపూర్ గ్రామంలో గల గుట్ట క్రసర్ ఏర్పాటు చేసుకొని, పదివేల క్యూబిక్ మీటర్లకు అనుమతులు పొంది, ఐదు లక్షల క్యూబిక్ మీటర్ల లోతు వరకు తవ్వి ప్రభుత్వానికి ఎలాంటి పన్నులు, చెల్లించకుండా,మరోపక్క రైతాంగానికి తీవ్ర అన్యాయం చేసిన చరిత్ర ప్రశాంత్ ప్రశాంత్ రెడ్డి గాని ఆయన ఆరోపించారు.ఇలా అదనంగా క్యూబిక్ మీటర్లు తవ్వి ప్రభుత్వానికి 112 కోట్ల రూపాయల బకాయిలు, అంతేకాకుండా విద్యుత్ బిల్లులు 52 లక్షల రూపాయలు ఇప్పటివరకు ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉందని, దీనిపై ప్రశాంత్ రెడ్డి సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. తాము అధికారంలో ఉన్నప్పటికీ ఏనాడు కూడా కక్షపూరితంగా వ్యవహరించలేదని, ఇప్పటివరకు మేము దీనిపై విచారణ జరపాలని ఎవరిపై ఒత్తిడి తేలేదని ఆయన తెలియజేశారు. ప్రశాంత్ రెడ్డి ధర్మ సూత్రాలు చెబుతూనే, మరోపక్క దొమ్మరి వేషాలు వేస్తూ ప్రజలను మాయ మాటలతో నమ్మించాలనుకుంటే బాల్కొండ నియోజకవర్గం ప్రజలు నమ్మరని ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి అన్నారు. అవినీతి– అక్రమాలపై వారం రోజుల్లోపు ప్రశాంత్ రెడ్డి చర్చకు రాకుంటే బట్టాపూర్ దొంగగా నామకరణం చేస్తాం.ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి సవాల్...

వారం రోజుల్లోపు వచ్చే సంక్రాంతి వరకు ఏ తారీకునైనా, ఎక్కడైనా, ఏ వేదిక పైన అయినా, ప్రశాంత్ రెడ్డి నిర్ణయించిన సమయానికి తాము చర్చకు రావడానికి సిద్ధంగా ఉన్నామని, ప్రశాంత్ రెడ్డి,సమయం, తేదీ, వేదిక నిర్ణయించి చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఒక వేళ చర్చకు ప్రశాంత్ రెడ్డి రాకుంటే భట్టాపూర్ దొంగగా ప్రశాంత్ రెడ్డికి బాల్కొండ నియోజకవర్గం ప్రజల సమక్షంలో నామకరణం చేస్తామని హెచ్చరించారు.ఇకనైనా ప్రశాంత్ రెడ్డి చిల్లర వేషాలు,దొంగ పనులు, తప్పుడు ఆరోపణలు మానుకోవాలని ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి హిత బోధ చేశారు. ఎన్నికల్లో120 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి అతి తక్కువ మెజార్టీతో గెలిచి, ఇంకా బాల్కొండ నియోజకవర్గ ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని, దొంగ పనులు మానుకోవాలని ఆయన సూచించారు.ఆయన సోదరుడు సైతం ఉద్యోగం చేయాల్సి ఉండగా తన మంత్రి అండదండలతో, ప్రస్తుతము తన అన్న ఎమ్మెల్యే హోదాలో ఉండడంతో, ఉద్యోగం చేయకుండా, బాల్కొండ నియోజకవర్గం లోని నాయకులతో కలిసి తిరుగుతూ, అటు ప్రజలను, ఇటు కార్యకర్తలను తప్పుదోవ పట్టిస్తూ, తన అన్న విజయానికి పాటుపడడం సరైనది కాదని, ఇప్పటికైనా ఉద్యోగం వెలగబెట్టాలని సూచించారు. ఈ సమావేశంలో బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు, తదితరులు, పాల్గొన్నారు.

# రత్నాపూర్ గ్రామంలో విద్యుత్ సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కరించాలి

## విద్యుత్ ఏ.ఈకి వినతి పత్రం అందించిన సర్పంచ్ ప్రతిమ

వాస్తవం : రామగిరి

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో విద్యుత్ సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కరించాలని కోరుతూ స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు గురువారం ఏ.ఈ కొరండ్ల మహేందర్ రెడ్డి కి వినతి పత్రం అందించారు. రత్నాపూర్,రాంనగర్, సంజీవనగర్,నాగేపల్లి ఎక్స్ రోడ్డు ప్రాంతంలో ఎడ్లబండ్లలో,ట్రాక్టర్లలో,గడ్డికుప్పలు,ఓవర్ లోడ్ లారీలు వెళ్లుతున్నప్పుడు పొట్టి విద్యుత్ స్థంబాలలంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వీటి స్థానంలో పెద్ద సిమెంట్ విద్యుత్ స్థంబాలు వేయగలరు.ఐరన్ పోల్ లను గుర్తించి వీటిని తొలగించి పెద్ద సిమెంట్ విద్యుత్ స్థంబాలు వేయాలి.లూజ్(లూప్) విద్యుత్ లైన్లు సరి చేయాలి.రత్నాపూర్ 33/11 సబ్ స్టేషన్ నుండి అగ్రికల్చర్ ఫీడర్ వేరుచేసి రత్నాపూర్ కు టౌన్ ఫీడర్ ద్వారా విద్యుత్ సరఫరా చేయాలి.లో ఓల్టేజ్ ఉన్న ప్రాంతంలో నూతన ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయాలి.రత్నాపూర్ టౌన్ లో 3 ఫేజ్ విద్యుత్ లైన్ లు వేయాలి.రత్నాపూర్ వడ్లవాడలో విద్యుత్ లైన్ లతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి.దీనిని తొలగించి వేరే వైపు మరలించాలి.రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో ఇందిరమ్మ గృహం ఫైలెట్ ప్రాజెక్టుగా ప్రభుత్వం తీసుకుంది. ఇందిరమ్మ గృహాలు నిర్మించుకున్న నిరుపేదల గృహాలపై విద్యుత్ లైన్లు ఉండడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొందరి గృహాల పై కప్పులు / స్లాబ్ అగిపోయాయి. రాంనగర్ పోషమ్మ దేవాలయం నుంచి సులభ్ కాంప్లెక్స్ మధ్య 11 కె.వి విద్యుత్ లైన్ ప్రమాదకరంగా మారింది. దీనిని తొలగించి మార్చాలనీ, ప ప్రాంతంలో ఉన్న గుడి సెవాసులకు గృహజ్యోతి పథకం కింద ఉచిత విద్యుత్ మీటర్లు బిగించాలనీ,రాంనగర్లో తాటికోండ కళావతికి చెందిన ఇందిరమ్మ ఇంటిమీద నుంచి విద్యుత్ లైన్ పోతుంది.ఇలా అనేక ప్రాంతాలలో ఇందిరమ్మ గృహాల పై ఉన్న విద్యుత్ లైన్లను గుర్తించి తోలగించాలనీ కోరుతున్నాం.లద్నాపూర్ ఆర్అండ్ఆర్ సైట్(లక్ష్మనగర్) ప్లాట్లలో ఇందిరమ్మ గృహాలకు విద్యుత్ లైన్లు లేక ఇబ్బంది ఏర్పడుతుంది.ఈ సమస్యను పరిష్కారించాలనీ కోరుతున్నం.650 ఇంటి స్థలాలు గల 20 సంవత్సరాల క్రితం ఇచ్చారు.విద్యుత్ సమస్యలు గతంలో ఎవ్వరు రత్నాపూర్ గ్రామ పంచాయితీ పరిధి లద్నాపూర్ ఆర్అండ్ఆర్ ప్లాట్స్(లక్ష్మనగర్)లో సుమారు పరిష్కారించలేదు.ఈ ప్లాట్స్ లో ఐరన్(ఇనుప) విద్యుత్ స్థంబాలు తొలగించాలి.పెద్ద సిమెంట్ విద్యుత్ స్థంబాలు వేయాలి.నూతన గృహాలు నిర్మాణం జరుగుతున్నాయి.వీటికి 3 ఫేజ్ లైన్లు వేయాలి. కొత్త ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయాలి.ఈ పనులు త్వరగతిన పూర్తి చేయాలని కోరడం జరిగింది.



## శ్రీ త్యాగరాజ స్వామి ఆరాధన

# వారోత్సవాలు ప్రారంభం





వాస్తవం : వేములవాడ

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం ఆధ్వర్యంలో గురువారం నాద బ్రహ్మ,లయ బ్రహ్మ సద్గురు శ్రీ త్యాగరాజ అరదానోత్సవ వారోత్సవాలు ప్రారంభించారు. శ్రీ త్యాగరాజ స్వామి సంకీర్తనలు వాయిద్యాలతో ఊరేగింపు నిర్వహించి శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు.నాద బ్రహ్మ, లయ బ్రహ్మ సద్గురు శ్రీ త్యాగరాజ 73 వ వారోత్సవాలు సంప్రదాయ బద్దంగా ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో ప్రారంభించారు. సోమవారం వరకు శ్రీ త్యాగరాజ ఉత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ముఖ్య కార్యాచరణ అధికారి ఎల్ రమాదేవి,ఎఎస్పీ రుత్విక్ సాయి,ఆలయ అర్చకులు,ఆలయ అధికారులు,సిబ్బంది,కళాకారులు పాల్గొన్నారు.


పుట్టినరోజులు, పదవీ విరమణ శుభాకాంక్షల ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190
వాస్తవం


# 13 వరకు ముగ్గుల పోటీలు

వాస్తవం : శేర్లింగంపల్లి

ఆరోగ్యకరమైన నేర రహిత సమాజం కోసం మద్యపానాన్ని నిషేధించాలి..మత్తుపదార్థాలను నిర్మూలించాలి.. యువత మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడాలి అనే నినా దంతో మియాపూర్ 108 డివిజన్ పరిధిలో వాడవాడన తేదీ: 8 నుండి 13 జనవరి వరకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా గురువారం ముజాఫర్ అహ్మద్ నగర్లో ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీలో స్థానిక ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయ బృందం మహిళలు వేసిన ముగ్గులను పరిశీలించి విజేతలను నిర్ణయించారు విజేతలకు స్థానిక మియాపూర్ సెక్టర్ ఎస్సై సవిత, శిరీష రెడ్డి చేతుల మీదుగా మెమెంటోస్ అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకులు తాండ్ర కళావతి,అంగడి పుష్ప, వల్లేపు అనిత, శివాని, సుల్తానాబేగం,రజియాబేగం, స్థానిక మహిళలు మహిళలు హాజరై విజయవంతం చేశారు.



# సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డు నియామకాలలో అక్రమాలు

### స్థానికులు,భూ నిర్వాసితులకు అన్యాయం

వాస్తవం : రామగిరి

సింగరేణి సంస్థలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డు నియామకాల విషయంలో తీవ్ర అక్రమాలు జరుగుతున్నాయని స్థానిక కాంగ్రెస్ నాయకులుఆరోపించారు. స్థానికులు, భూ నిర్వాసితులను పూర్తిగా విస్మరించి,సింగరేణి అధికారులు,సెక్యూరిటీ కాంట్రాక్టర్లు కుమ్మక్కై దళారీ వ్యవస్థగా మారి నాన్‌లోకల్ వ్యక్తులకు ఉద్యోగాలు అమ్ముకుంటున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ వ్యవహారం పసిగట్టిన స్థానిక కాంగ్రెస్ నాయకులు గట్టిగా నిలదీశారు.స్థానిక యువతకు రావాల్సిన ఉద్యోగాలను దూరం చేసి, డబ్బు ఉన్నవారికి మాత్రమే అవకాశాలు కల్పించడం అన్యాయమని పేర్కొన్నారు.ఈ అక్రమ నియామకాలను వెంటనే రద్దు చేసి,స్థానికులు,భూ నిర్వాసితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సింగరేణి చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ షబీరుద్దీన్‌కు లేఖ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తోట చంద్రయ్య,మాజీ ఎంపీటీసీ ముస్త్యాల శ్రీనివాస్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మోత్కూరి అవినాష్ గౌడ్,కాళేశ్వర దేవస్థాన డైరెక్టర్ కాటం సత్యం,జిల్లా బీజేపీ నాయకులు ముల్కూరి శ్రీనివాస్,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిద్దం మురళి,కాంట్రాక్టు కార్మిక సంఘం నాయకులు ఉడుత శంకర్, బండ కిరణ్ రెడ్డి,సంతోష్ గౌడ్,నాయకులు శ్రీనివాస చారి తదితరులు పాల్గొన్నారు.



# వేములవాడలో బీటీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

**తీరనున్న దుమ్ము కష్టాలు..**

**కోరుట్ల బస్టాండ్ నుండి చెక్కపల్లి బస్టాండ్ వరకు కొత్త రోడ్డు**



**వాస్తవం : వేములవాడ**

వేములవాడ పట్టణ ప్రజలకు, వ్యాపారులకు ఎట్టకేలకు దుమ్ము ధూళి నుండి విముక్తి కలగనుంది. పట్టణంలోని కోరుట్ల బస్టాండ్ నుండి చెక్కపల్లి బస్టాండ్ వరకు సుమారు 600 మీటర్ల మేర నూతన బీటీ రోడ్డు నిర్మాణ పనులు గురువారం రోజు ప్రారంభమయ్యాయి. గత నెల రోజుల క్రితం కాంట్రాక్టర్ రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా రోడ్డుకు ఇరువైపులా మట్టిని తొలగించి వదిలేశారు. దీనివల్ల వాహనాలు వెళ్తున్నప్పుడు విపరీతమైన దుమ్ము లేచి అటువైపుగా వెళ్లే పాదచారులు, స్థానిక నివాసితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా రోడ్డు పక్కన ఉన్న దుకాణదారులు దుమ్ము వల్ల తమ వ్యాపారాలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తూ వచ్చారు. ప్రజల ఇబ్బందులను గమనించిన అధికారులు, కాంట్రాక్టర్ నేడు చెక్కపల్లి బస్టాండ్ నుండి పాత రోడ్డును తొలగించి కొత్త బీటీ రోడ్డ వేసే పనులను మొదలుపెట్టారు. ఆధునిక యంత్రాలతో పనులు చకచకా సాగుతున్నాయి. పట్టణవాసులు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ రోడ్డు పనులు ఎట్టకేలకు పట్టాలెక్కడంతో పట్టణ ప్రజలు, షాపుల యజమానులు హర్షం వ్యక్తం చేస్తు న్నారు. నాణ్యతతో కూడిన రోడ్డును త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని వారు కోరుతున్నారు.

# వేములవాడ ప్రాంతీయ వైద్యశాలలో స్వచ్ఛభారత్



**వాస్తవం : వేములవాడ**

స్వచ్ఛ భారత్ అవగాహన కార్యక్రమంలో కాయకల్ప కార్యక్రమంలో భాగంగా వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలలో గురువారం స్వచ్ఛ భారత్ నిర్వహించారు. పారిశుధ్యం, స్వచ్ఛత నిత్య జీవితంలో ఎంత ప్రాధాన్యత సంతరించుకుందో , దానిని ఎలా పాటించాలో అనే విషయాలని సిబ్బంది అందరు కలిసి చర్చించుకొని వాటిని పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం వేములవాడ వీధుల్లో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ రవీందర్‌తో పాటు ఇతర వైద్యులు డాక్టర్ పెంచలయ్య, డాక్టర్ అనిల్ , డాక్టర్ తిరుపతి, డాక్టర్ ప్రణతి, వైద్యశాల సిబ్బంది నాగరాజు, అంజమ్మ, ఝాన్సీ, బ్లోసమ్, సానిటరీ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళ హత్య కేసులో నిందితునికి యావజ్జీవ కారాగార శిక్ష



**వాస్తవం:కాటారం:** 2019లో కాటారం మండలంలో జరిగిన మహిళ హత్య కేసులో నిందితుడికి కోర్టు యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి చి. రమేష్ బాబు గురువారం నిందితుడు రాదండి రవిపై నేరం రుజువుకావడంతో యావజ్జీవ కారాగార శిక్షతో పాటు రూ.10,500 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. మహాదేవ్‌పూర్ మండలం సూరారం గ్రామానికి చెందిన పూజ (మృతురాలు)కు కాటారం మండలం విలాసాగర్ గ్రామానికి చెందిన బోడ సురేష్‌తో వివాహం కాగా, ఆయన 2018లో అనారోగ్యంతో మృతి చెందాడు. అనంతరం పూ జకు వీఆర్‌ఏ ఉద్యోగం లభించింది. ఈ క్రమంలో విలాసాగర్ గ్రామానికి చెందిన రాదండి రవితో ఆమెకు అక్రమ సంబంధం ఏర్పడింది. డబ్బులు, బంగారం విషయమై విభేదాలు తలెత్తడంతో పూజను హత్య చేయాలనే ఉద్దేశంతో 12-03-2019 రాత్రి ఆమెపై కిరోసిన్ పోసి నిప్పంటించాడు. తీవ్రంగా కాలిన గాయాలతో పూజను తొలుత మహాదేవ్‌పూర్ ప్రభుత్వ ఆసుపత్రికి, అనంతరం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తర లించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు పోలీ సులు కేసు నమోదు చేసి దర్యాప్తు పూర్తి చేసి చార్జిషీట్ దాఖలు చేశారు. కేసు విచా రణలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎదులాపురం శ్రీనివాస్ వాదనలు వినిపించగా, సాక్ష్య ధా రాల ఆధారంగా కోర్టు నిందితుడికి శిక్ష విధించింది. ఈ కేసులో సమర్థవం తంగా పని చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ అభినందించారు.

# వివాహిత అదృశ్యం..కేసు నమోదు

**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**

ఎల్లారెడ్డిపేట మండలం గుంటపల్లి చెరువు తండాకు చెందిన భూక్య మంగవ్వ (కులం: ఎస్టీ లంబాడా) ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం భూక్య మంగవ్వకు నలుగురు కూతుర్లు, ఒక కొడుకు ఉండగా, నలుగురు కూతుర్లకు వివాహాలు చేశారు. రెండవ కూతురు మాలోత్ సునీతకు భర్త రమేష్ కాగా, అతడు నాలుగు సంవత్సరాల క్రితం మృతి చెందడంతో సునీత తల్లి వద్దనే ఉంటోంది. ఈ నెల 7వ తేదీ (07-01-2026) రాత్రి 8 గంటల సమయంలో మాలోత్ సునీత ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఎంతసేపటికీ ఇంటికి రాకపోవడంతో చుట్టు పక్కల బంధువుల ఇళ్లలో వెతికినా ఆచూకీ లభించలేదని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఫిర్యాదు మేరకు ఎల్లారెడ్డిపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై రాహుల్ రెడ్డి తెలిపారు.



# ఉపవాసం...మెదడు, ఆరోగ్యంపై ప్రభావం

**వరంగల్ ప్రతినిధి : వాస్తవం**

మనిషి నైజం విచిత్రంగా ఉంటుంది. మంచి ఆరోగ్యం కోసం ఇవి చెయ్, అవి చేయంటే చేయరు. కానీ ఆహారపుటలవాట్లు మానుకోవాలని చెబితే చేయరు. ఒకవేళ అది పాటిస్తే అనుకున్నది సాధిస్తారు. ఇంట్లో అందరికీ బాగుంటుంది. అనుకున్న పనులు సకాలంలో పూర్తి చేస్తారని ఎవరైనా, ముఖ్యంగా పురోహితులు (అయ్యగారు) చెబితే ఇట్టే చేసేస్తారు. ఎందుకంటే మనిషి ఆచార వ్యవహారాలు పాటించడంలో ముందుటాడు కాబట్టి. ఇందులో భాగంగా ఈ ఈ వారాలు ఖచ్చితంగా ఉపవాస దీక్షలు పాటించాలని చెబితే తూచా తప్పకుండా పాటిస్తారు. ఉపవాసం అనేది కేవలం ఆహారపు అలవాట్లను మార్చడమే కాదు, అది మెదడు పనితీరును కూడా అనేక ముఖ్యమైన మార్గాల్లో ప్రభావితం చేస్తుందని కొన్ని పరిశోధనలు చెబుతు న్నాయి. ఒక వ్యక్తి ఉపవాసం ఉన్నప్పుడు, శరీరం శక్తి కోసం గ్లూకోజ్‌కు బదులుగా కీటోన్‌లను ప్రధాన ఇంధనంగా వాడుకోవడం ప్రారంభిస్తుంది. కీటోన్‌లు మెదడుకు చాలా సమర్థవంతమైన ఇంధనంగా పరిగణించబడతాయి. ఈ మార్పు వల్ల మెదడులోని సంకేతాల వ్యవస్థతోపాటు శరీరంలో శక్తి సమతుల్యత మెరుగుపడతాయి. అంతేకాదు మనిషి ఆరోగ్యవంతంగా, చురుగ్గా ఉంటాడు. అందుకే, ఉపవాసం ఉన్న సమయంలో చాలా మంది తాము మరింత ఏకాగ్రతతో, మానసిక ప్రశాంతతో ఉన్నట్లు భావిస్తారు. అంతేకాదు కొందరు తమ ఇష్ట దైవానికి ఉపవాసం ఉన్నామన్న ఆత్మ సంతృప్తిని వ్యక్తం చేస్తారు.

**కీలకాంశాలు :** మెదడు అనుకూలత ఉపవాసం మెదడు కొత్త సంబంధాలను ఏర్పరచుకునే సామర్థ్యాన్ని పెంచుతుందని శాస్త్రీయ అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఇది నేర్చుకోవడం, జ్ఞాపకశక్తి మరియు మొత్తం మెదడుఆరోగ్యానికి ఎంతో ముఖ్యం.

**కణాల శుద్ధీకరణ**

ఉపవాసం వల్ల ఆటోఫాగి అనే ప్రక్రియ ఉత్తేజితం అవుతుంది. ఇది శరీరంలో దెబ్బతిన్న కణాలను తొలగించి, కొత్త కణాల పునరుద్ధరణకు తోడ్పడే ఒక సహజ శుద్ధీకరణ ప్రక్రియ.

**వాపు, ఇన్సులిన్ :** ఉపవాసం శరీరంలో వాపును తగ్గించి, ఇన్సులిన్ సున్నితత్వాన్ని పెంచుతుంది. తక్కువ వాపు స్థాయిని మెదడు దీర్ఘకాలికంగా ఆరోగ్యంగా ఉండటానికి సహాయపడతాయి.

**మానసిక దృఢత్వం :** ఒత్తిడిని తట్టుకోవడం, మానసిక స్థితిని మెరుగుపరచడంలో సహాయపడే రసాయనాలు మరియు హార్మోన్లపై కూడా ఉపవాసం ప్రభావం చూపుతుంది.

**ముగింపు :**

సరళంగా చెప్పాలంటే, ఉపవాసం కేవలం శరీరాన్నే కాదు, మెదడు శక్తిని ఉపయోగించే విధానాన్ని మరియు ఒత్తిడికి ప్రతిస్పందించే తీరును కూడా మారుస్తుంది. సురక్షితమైన పద్ధతులతో ఉపవాసం చేయడం వల్ల మెదడు పనితీరు మెరుగుపడి, ఆరోగ్యకరమైన జీవనశైలికి బాటలు వేస్తుంది.



# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదలకు న్యాయం

**ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్**

**మేడిపల్లి : వాస్తవం**





మేడ్చల్ నియోజకవర్గంలోని బోడుప్పల్ డివిజన్, పరిధిలోని అంబేద్కర్ నగర్ లో నిర్మితమైన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ పూజా కార్యక్రమంలో బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, మేడ్చల్ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, స్థానిక కార్పొరేటర్ రాసాల వెంకటేష్, మాజీ కార్పొరేటర్ జక్కా రాములు, మాజీ ఎంపిటిసి నత్తి మైసయ్య స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి లబ్ధిదారుల ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అజయ్ యాదవ్ మాట్లాడుతూ, "కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పేద కుటుంబాలకు స్వంత గృహ సాకారం చేస్తూ ఇందిరమ్మ ఇళ్లు అందజేసింది. ఈ పథకం ద్వారా లక్షలాది కుటుంబాలకు లబ్ధి చేకూరింది" అని తెలిపారు. లబ్ధిదారులు మాట్లాడుతూ రూ. 5 లక్షల ఆర్థిక సాయంతో తమకు సొంత ఇల్లు కలగజేసినందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జీ వజ్రేష్ యాదవ్‌కి జీవితాంతం రుణపడి ఉంటామని వారు పేర్కొన్నారు.

# పెద్దపల్లి మున్సిపాలిటీపై కాషాయం జండా ఎగారవేయాలి

**మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణా రెడ్డి**



**వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ**

భారతీయజనతా పార్టీ పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణ రెడ్డి క్యాంపు కార్యాలయం స్థానిక హనుమాన్‌నగర్‌లో మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమీక్షా సమావేశాన్ని నిర్వహించి నాయకులకుకార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లుతూ,స్థానిక సమస్యలపై దృష్టి సారించి వాటి పరిష్కారం కోసం ప్రజల పక్షన పనిచేయాలని,పార్టీ కార్యకర్తలే పార్టీకి నిజమైన శక్తి అని క్రమశిక్షణ నిబద్ధతతో పనిచేస్తే మున్సిపల్ ఎలక్షన్ లో ఘన విజయం ఖాయమని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి కదారి అశోక్ రావు,పల్లె సదానందం, సీనియర్ నాయకులు శిలావేరు ఓదెలు,రామ్ సింగ్,పర్శ సమయ్య,అకెనపల్లి క్రాంతి,వెల్లంపల్లి శ్రీనివాస్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిలారపు పర్వతాలు,పెద్దపల్లి పట్టణ మాజీ అధ్యక్షులు కావేటి రాజగోపాల్,పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు పెంజర్ల రాకేష్, ఒల్లే తిరుపతి,బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# మేడిపల్లి శ్రీ చైతన్య స్కూల్‌లో ఫుడ్ ఫెస్టివల్

**పాల్గొన్న తుంగతుర్తి రవి**

**మేడిపల్లి : వాస్తవం :**





గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్9వ డివిజన్ మేడిపల్లిలోని పర్వతాపూర్ ప్రాంతంలో గురువారం శ్రీ చైతన్య గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ, ఇలాంటి ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడమే కాకుండా, పోషకాహారంపై అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. చిన్న వయస్సులోనే ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై అవగాహన కలిగితే భవిష్యత్తులో ఆరోగ్యవంతమైన సమాజం నిర్మించవచ్చని అన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన వివిధ రకాల ఆహార పదార్థాలు, వారి ఆలోచనా విధానం ప్రశంసనీయమని పేర్కొంటూ, ఇటువంటి వినూత్న కార్యక్రమాలను నిర్వహిస్తున్న శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ రమేష్, యాసారం నాగేష్, కపిల్ , శ్రీ చైతన్య గ్రూప్ అఫ్ స్కూల్స్ పర్వతపూర్ బ్రాంచ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ రమేష్ బాబు, నారపల్లి బ్రాంచ్ ప్రిన్సిపాల్ వెంకటేష్ యాదవ్, అకాడమిక్ ఇంచార్జి విశాల్ మరియు స్కూల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

**దళిత సామాజిక హక్కుల పరిరక్షణ సమితి జిల్లా ఉపాధ్యక్షులుగా,రామగుండం కార్పొరేషన్ ఇంచార్జిగా**

# మారముళ్ళ మల్లయ్య



**వాస్తవం:గోదావరిఖని**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వివిధ దళిత సంఘాల్లో అనేక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటు దళితులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పోరాటాలు చేస్తూ దళితుల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్న రామగుండం నియోజకవర్గం ఎన్ టి పి సి ప్రాంతానికి చెందిన మారముళ్ళ మల్లయ్యను దళిత సామాజిక హక్కుల పరిరక్షణ సమితి జిల్లా ఉపాధ్యక్షులుగా, రామగుండం కార్పొరేషన్ ఇన్చార్జిగా సంస్థ జిల్లా అధ్యక్షులు చిలుక ప్రసాద్ నియమించారు. మల్లయ్య రానున్న రోజుల్లో పెద్దపెల్లి జిల్లాలోని దళితులందరినీ ఏకం చేస్తూ వారి సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తూ సంఘం ప్రతిష్టకు మరింత బలం చేకూర్చేయాలని ఆశిస్తూ నియమించడం జరిగిందని అన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే**

**రోడ్డు ప్రమాదాల నివారణకే డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు**

**వాస్తవం: రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే చర్యలు తప్పదని, మద్యం సేవించి వాహనాన్ని నడిపితే కఠిన చర్యలు తప్పదని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన 61 మందిపై , మద్యం సేవించి వాహనాలు నడిపిన 55 మందిపై కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం జిల్లా ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ.. ప్రజా శాంతి భద్రతలు,రోడ్డు ప్రమాదాల నివారణయే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం , మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి చర్యలపై పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరిస్తోందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే ప్రాంతాలపై నిరంతరం నిఘా ఉంచుతున్నామని, అందులో భాగంగానే ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం చట్టరీత్యా నేరమని ,ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.








# ఒక వ్యక్తి కాదు..ఓ సేవా శక్తి

**నిరుపేదలకు అండగా దార మొండయ్య (మధు)**

**వాస్తవం : గోదావరిఖని ఆర్సీ**

పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలం ఇద్దులాపూర్ గ్రామానికి చెందిన దార మొండయ్య (మధు) నేడు కేవలం ఒక వ్యక్తి మాత్రమే కాదు.. నిరుపేదలకు అండగా, బాధితులకు భరోసాగా మారిన సేవా ప్రతీకగా నిలుస్తున్నారు. కీర్తిశేషులు దార మధునవ్వ రాజమల్లయ్య పుణ్య దంపతుల కుమారుడైన మధు, తల్లిదండ్రులు కూలీ పనులతో జీవనం సాగించినప్పటికీ వారి కష్ట జీవన విలువలను తన రక్తంలో మోసుకుంటూ, మాటలకే పరిమితం కాకుండా చేతలతో సేవ చేసే వ్యక్తిగా సమాజంలో ప్రత్యేక గుర్తింపును సంపాదించారు. చిన్ననాటి నుంచే పేదరికాన్ని అనుభవించిన ఆయన, అదే అనుభవాన్ని తన బలంగా మార్చుకుని నేటి సమాజానికి దారి చూపే స్థాయికి ఎదిగారు. 2004 సంవత్సరం నుంచి నేటి వరకు కుటుంబ, సామాజిక సమస్యలతో అల్లాడుతున్న వందలాది బాధితులకు ఫ్యామిలీ కౌన్సెలింగ్ ద్వారా న్యాయం, పరిష్కారం, భరోసా అందిస్తూ అండగా నిలుస్తున్నారు. నిరుపేద ఎక్కడ ఆపతిలో ఉన్నా "మధు ఉన్నాడు" అనే నమ్మకం ప్రజల్లో బలంగా నిలిచింది. తన వద్దకు వచ్చిన ప్రతి బాధితుడిని కుటుంబ సభ్యుడిలా భావించి, సమస్య తీవ్రతను అర్థం చేసుకుని, చట్టపరమైన అవగాహనతో పాటు మానవీయ దృష్టితో పరిష్కారం చూపడం ఆయన సేవా విధానానికి నిదర్శనం. 2015 సంవత్సరం నుంచి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, జనరల్ గురుకులాల్లో చదువుతున్న విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో సమన్వయంతో పనిచేస్తూ, పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా సేవలు అందిస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యంగా ఎటువంటి స్వార్థం లేకుండా చేసిన సేవలు అనేక కుటుంబాల్లో ఆశలు నింపాయి. విద్యా, వసతి, భద్రత, హక్కుల పరిరక్షణ వంటి అంశాల్లో విద్యార్థులకు అండగా నిలిచి, వారి జీవితాలకు దిశా నిర్దేశం చేశారు. ఈ నిరంతర సేవలకు గుర్తింపుగా దార మొండయ్య (మధు) ఇప్పటివరకు ఆరు జాతీయ పురస్కారాలు, ఆరు రాష్ట్ర పురస్కారాలు అందుకోవడం విశేషం. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఆయన పేరు సేవకు మరో పేరుగా మారింది. ప్రస్తుతం టీజిపిఏ తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకుడిగా, మంథని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల బాలురు పేరెంట్స్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. నిరుపేదల గుండెల్లో నమ్మకంగా, బాధితుల జీవితాల్లో వెలుగుగా నిలుస్తున్న ఇలాంటి సేవా యోధులను ప్రభుత్వం తప్పక ఆదుకోవాలని, ఎందుకంటే ఇలాంటి వ్యక్తులు సమాజానికి చాలా అవసరమని పలు వురు అభిప్రాయపడుతున్నారు.



# సీఎంఆర్ఎఫ్‌తో నిరుపేదలకు మేలు

**- తెలంగాణకు శ్రీరామరక్ష మాజీ సీఎం కేసీఆర్**

**- నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలు సీఎంఆర్ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలి**

**- బీఆర్ఎస్ పార్టీ కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్**

**వాస్తవం, గజ్వేల్ ఆర్ సి :**

సీఎంఆర్ఎఫ్‌తో నిరుపేదలకు ఎంతో మేలు జరుగుతుందని బీఆర్ఎస్ పార్టీ కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్ అన్నారు. గురువారం కొండపాక మండలం దుద్దెడ గ్రామంలోని గడ్డమిది నరసింహులు 32000, రోడ్డ నరసయ్య 15000, సలేంద్ర వర్షిని 18000ల సీఎంఆర్ఎఫ్ చెక్కులను నూనె కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఆర్థికంగా ఎంతో మేలు చేస్తుందని, నిరుపేద మధ్యతరగతి కుటుంబాల వారు దీన్ని కచ్చితంగా సీఎంఆర్ఎఫ్ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత కొండపాక మండలంలో వేలాది మందికి సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగిందని అన్నారు. తెలంగాణ రాక ముందు సీమాంధ్ర నాయకులు సీఎం ఆర్ఎఫ్ అనే పథకాన్ని ఆంధ్ర రాయలసీమకు మాత్రమే పరిమితం చేశారన్నారు. కేసీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి నిరుపేద, మధ్యతరగతి కుటుంబాల వారికి సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆ కుటుంబానికి ఆర్థిక ప్రగతిని అందించేందుకు కృషి చేసిందని అన్నారు. మంటి పనికైనా ఇంటివాడు ఉండాలని మన తెలంగాణ రాష్ట్రం ఇంకా అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందు వరుసలో ఉండాలంటే 14 సంవత్సరాల పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని ప్రత్యేక తెలంగాణగా సాధించిన కెసిఆర్ ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉంటేనే ఈ తెలంగాణకు శ్రీరామరక్ష అని అన్నారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులు రావడానికి కృషి చేసిన తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, బిఆర్ఎస్ గజ్వేల్ నియోజక వర్గ ఇన్చార్జి వంటేరు ప్రతాపరెడ్డికి లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు చిలుముల రామ్మోహన్ ముదిరాజ్ , మాజీ ఉపసర్పంచ్ గుండెల్లి ఆంజనేయులు, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు చిక్కుడు భాను ముదిరాజ్ , ఎస్టీ సెల్ అధ్యక్షులు కెమ్మసారం శ్యామ్, నాయకులు ఎండి.మగ్దుమ్, జగపతి ఎల్లం, బ్రహ్మాచారి, చిక్కుడు సాయి కిరణ్, పబ్బోజు వినయ్, భరత్, గాధగోని రాకేష్,కెమ్మసారం సంతోష్ పాల్గొన్నారు.




# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలి

**సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో నెలలో 100 ఇండ్లు ప్రారంభానికి సిద్ధం చేయాలి**

**జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**సిరిసిల్ల 8 వార్డ్‌లో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన**

**వాస్తవం: రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 8వ వార్డ్‌లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను గురువారం ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు.వార్డ్‌లోని బదుగు లక్ష్మి, బదుగు బాబు సునీత, కత్తెర లక్ష్మి, బదుగు ప్రియాంక ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటుండగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ వెళ్లి లబ్ధిదారులతో మాట్లాడారు. ఇల్లు ఎప్పుడు మొదలు పెట్టారు? ప్రభుత్వ సహాయం అందుతుందా? తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం మొత్తం 808 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందని, వాటిలో 554 ఇండ్లకు ముగ్గు పోశారని, 461 ఇండ్లు బేస్ మెంట్ లెవెల్, 326 గోడల లెవెల్ లో, 250 స్లాబ్ లెవెల్ లో ఉన్నాయని ఇంచార్జి కలెక్టర్ వెల్లడించారు. ముగ్గు పోసిన వారితో పనులు మొదలు పెట్టించాలని, బేస్‌మెంట్ వరకు పూర్తి చేసిన వారిని గోడల వరకు, అక్కడి నుంచి స్లాబ్ లెవెల్ కు, తుది దశ పనులు పూర్తి చేసేలా.. ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలని ఆదేశించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో స్లాబ్ లెవెల్ లో ఉన్న ఇండ్లలో ఈ నెలలో 100 పూర్తి చేసి, గృహ ప్రవేశానిక్ సిద్ధం చేయాలని ఆదేశించారు. లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకోవాలని, నూతన గృహ ప్రవేశానికి తాను హాజరు అవుతానని తెలిపారు. ఈ పరిశీలనలో హౌసింగ్ పీడీ శంకర్, మున్సిపల్ కమిషనర్ ఖాదీర్ పాషా పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదరహిత సమాజమే లక్ష్యం

## ట్రాఫిక్ నియమాలపై విద్యార్థుల్లో అవగాహన

**వాస్తవం : గోదావరిఖని ఆర్సీ**

రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా "అరైవ్ -అలైవ్ కార్యక్రమంలో భాగంగా భవిష్యత్తులో రోడ్డు ప్రమాద రహిత సమాజం, ప్రమాదాలలో మరణాలు నియంత్రణ లక్ష్యంతో మండల న్యాయసేవాధికార సంస్థ, గోదావరిఖని ట్రాఫిక్ పోలీస్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు రహదారి భద్రత, న్యాయ పరమైన అంశాలు, ట్రాఫిక్ నియమాలపై అడిషనల్ డిస్ట్రిక్ట్ కోర్ట్ ఆవరణలో అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి డాక్టర్ టి. శ్రీనివాసరావు, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన సదస్సులో జడ్జి మాట్లాడుతూ....ట్రాఫిక్ నియమాల పాటించడం వల్ల ప్రమాదాలను ఎలా నివారించవచ్చో, హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం ప్రాధాన్యత, డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల కలిగే ప్రమాదాలు, మైనర్లు వాహనాలు నడపడం వల్ల ఎదురయ్యే న్యాయపరమైన సమస్యలపై విద్యార్థులకు స్పష్టంగా వివరించారు. అలాగే రోడ్డు ప్రమాదాల సందర్భంలో చట్టపరమైన హక్కులు, బాధ్యతలపై న్యాయసేవాధికారులు అవగాహన కల్పించారు. జడ్జి, పోలీస్ అధికారులతో కలిసి జెండా ఊపి అడిషనల్ డిస్ట్రిక్ట్ కోర్ట్ నుండి గాంధీ చౌక్ వరకు విద్యార్థులతో కలిసి రహదారి భద్రతపై నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ద్వారా ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించడం, రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది తెలిపారు.ఏసీపీ మాట్లాడుతూ..... ఎక్కువ మంది యువకులు యుద్దాల సమయంలో కన్నా నిత్యం మైనర్, ర్యాష్, త్రిబుల్ రైడ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం వలన ఎక్కువ మంది మరణించడం జరుగుతుంది అన్నారు. విద్యార్థి దశ నుండి రోడ్డు భద్రత, ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ, మీమీ కుటుంబ సభ్యులు, మిత్రులు, బంధువులు అందరూ పాటించేలా వారికీ అవగాహన కలిపిస్తూ, చైతన్య పరుస్తూ విద్యార్థులు రోడ్డు భద్రతకు రాయబారులుగా మారి సమాజంలో మార్పుకు దోహదపడాలని ఏసీపీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డా. టి. శ్రీనివాస్ రావు,అదనపు జిల్లా మరియు సెషన్స్ న్యాయమూర్తి, గోదావరిఖని, ఐ.సురత్ రాజ్ సింగ్,సెషన్స్ న్యాయమూర్తి, ఎన్. వెంకట సచిన్ రెడ్డి, ప్రధాన న్యాయమూర్తి (ప్రిన్సిపల్ జడ్జి), ధ్రువ వెంకటేష్ ద్వితీయ అదనపు న్యాయమూర్తి (II అదనపు జడ్జి), ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రావు, గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, ట్రాఫిక్ ఎస్ ఐ హరి శేఖర్, రామరాజు, లాయర్లు, కోర్ట్ సిబ్బంది, ప్రభుత్వ, శ్రీ చైతన్య మహర్షి డిగ్రీ కళాశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వాస్తవం : మంచిర్యాల జిల్లా ప్రతినిధి**

10వ తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా సైన్స్ కేంద్రంలో జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్యతో కలిసి ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో 10వ తరగతి వార్షిక పరీక్షలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2026 మార్చ్ నెలలో 10వ తరగతి వార్షిక పరీక్షకు సిద్ధమవుతున్న ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించి, 100 శాతం ఉత్తీర్ణతతో పాటు ఉత్తమ ఫలితాల సాధన దిశగా ప్రధానోపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలని తెలిపారు. ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చేలా ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షించాలని, 100 శాతం ఫలితాల సాధనకు అవసరమైన కార్యాచరణ రూపొందించుకోవాలని, విద్యార్థుల తల్లిదండ్రులతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహిస్తూ విద్యార్థులలో పురోగతికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆధునిక యాంత్రికరణ ద్వారా అన్ని రంగాలలో పని సులభతరం అవుతుందని, ఈ క్రమంలో విద్యార్థులు ఏకాగ్రతతో విద్య అభ్యసించి అన్ని రంగాలలో రాణించే విధంగా కృషి చేయాలని తెలిపారు. ప్రతి సబ్జెక్టు పై విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని, తెలుగు, ఇంగ్లీష్ భాషలలో పట్టు సాధించేలా చదవడం, మాట్లాడటం, రాయడం తప్పనిసరిగా వచ్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిర్ణీత గడువులో సిలబస్ పూర్తి చేయాలని, విద్యార్థులు ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చూడాలని తెలిపారు. గత విద్యా సంవత్సరంలో 96.4 శాతం ఫలితాలు సాధించడం జరిగిందని, ఈ విద్యా సంవత్సరంలో పూర్తి స్థాయిలో సాధించేలా అంకితభావంతో కృషి చేయాలని తెలిపారు.అనంతరం జిల్లా కేంద్రంలోని హోటల్ కుందనలో మంచిర్యాల, నిర్మల్ జిల్లాలకు చెందిన కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల ప్రత్యేక అధికారులు, ఆదర్శ పాఠశాలల బాలికల సంక్షేమ వసతి గృహాల వార్డెన్ లకు నిర్వహించిన 2వ రోజు శిక్షణ కార్యక్రమానికి జిల్లా విద్యాధికారితో కలిసి హాజరయ్యారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో బాలికలకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు వారికి భద్రత, భరోసా అందించాలని తెలిపారు. ప్రభుత్వం విద్య అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఈ క్రమంలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో బాలికల విద్యకు ప్రాముఖ్యత అందిస్తుందని తెలిపారు. అధికారులు, సిబ్బంది శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాఠశాలలలో అమలు చేయాలని తెలిపారు. జిల్లా విద్యాధికారి, ప్రత్యేక అధికారులు బాలికా విద్యపై ప్రదర్శించిన నాటికను అందరు తిలకించారు.ఈ కార్యక్రమంలో ఏ సి జి ఈ మల్లేశం, సమగ్ర శిక్ష సమన్వయకర్తలు భరత్, సత్యనారాయణమూర్తి, నిర్మల్ జిల్లా సమన్వయకర్త నవీన జ్యోతి, సహాయ సమన్వయకర్త రమాదేవి, ప్రధానోపాధ్యాయులు, ప్రత్యేక అధికారులు, మాస్టర్ ట్రైనర్ జ్యోతి, పాల్గొన్నారు.






# పెద్దపల్లి పట్టణంలోనే

# కోర్టు భవనం నిర్మించాలి




## కోర్టు నిర్మాణ స్థలంపై న్యాయవాదుల నిరసన

## గుట్ట ప్రాంతంలో కోర్టు నిర్మాణాన్ని వ్యతిరేకిస్తున్న న్యాయవాదులు

**వాస్తవం: పెద్దపల్లి ఆర్ సీ**

జిల్లా కోర్టు భవన నిర్మాణ స్థలం విషయంలో ప్రభుత్వ వైఖరిని పెద్దపల్లి న్యాయవాదులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.పట్టణంలోనే జిల్లా కోర్టును నిర్మించాలనే ఏకైక డిమాండ్‌తో గురువారం పెద్దపల్లి జిల్లా కోర్టు ముందు న్యాయవాదులు నిరసన దీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాదులు చింతల ఫణి సత్యనారాయణ రెడ్డి,మల్లారెడ్డి రామిరెడ్డి,జూనియర్ న్యాయవాదులు అజయ్ క్రాంతి సింగ్,కోటగిరి శ్రీనివాస్ మాట్లాడుతూ పెద్దపల్లి మండలం రాఘవాపూర్‌లో జిల్లా కోర్టు నిర్మాణ కోసం కేటాయించిన స్థలం గుట్ట ప్రాంతంలో ఉన్నందున కక్షదారులకు మాత్రమే కాదు, న్యాయమూర్తులు,సిబ్బందికి,న్యాయవాదులకు కూడా అసౌకర్యంగా ఉంటుందని వివరించారు.ఆ ప్రాంతంలో విపరీతంగా అడవి జంతువులు ఉంటాయని,రక్షణ పరంగా ఏమాత్రం సరి కాదని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా కోర్టు నిర్మాణ స్థలం గత నాలుగు సంవత్సరాలుగా వివాదాస్పదంగా ఉందని,ఈ సమస్యను పరిష్కరించాల్సిన బాధ్యత స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుపై ఉందని స్పష్టం చేశారు. న్యాయవాదుల అభిష్టానికి వ్యతిరేకంగా పెద్దపల్లి మండలం రాఘవాపూర్‌లో స్థలం కేటాయించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని,పెద్దపల్లిలో కావలసినంత ప్రభుత్వ స్థలం అందుబాటులో ఉందని,అక్కడే కోర్టు నిర్మాణం జరగాలని డిమాండ్ చేశారు.తాము చేస్తున్న పోరాటం న్యాయవాదుల స్వార్థం గురించి కాదని, న్యాయం కోసం వచ్చే కక్షిదారులను దృష్టిలో పెట్టుకొనే చేస్తున్నామని స్పష్టం చేశారు.కోర్టు నిర్మాణం అనేది వంద ఏళ్ల వరకు ఉండే పరిస్థితి కాబట్టి,స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించాలని కోరారు.బార్ కౌన్సిల్‌లో కూడా మెజారిటీ సభ్యులు పెద్దపల్లిలోనే కోర్టు ఉండాలని సూచన చేయడం జరిగిందని,ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వమే పట్టణంలో భూమిని కేటాయించాలని కోరారు.పెద్దపల్లి పట్టణంలోనే జిల్లా కోర్టు నిర్మించేంతవరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని,తదుపరి కార్యచరణలో భాగంగా అమరణ నిరాహార దీక్షకు కూడా సిద్ధంగా ఉన్నామని న్యాయవాదులు హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో న్యాయవాదులు డివి. రమణారెడ్డి,తిరుపతిరావు,ఎస్ వి.రమాదేవి,శ్రీపతి సత్తయ్య,ఠాకూర్ హనుమాన్ సింగ్,నవీన్ ఉద్దండ,రెడ్డి శంకర్,కొండ బత్తుల ఆంజనేయులు,ఇమ్రాన్,వి.రమేష్,ఎస్.వెంకటేష్, బాబ్బీ,మౌటం శ్రీనివాస్,అసరి రమేష్,కావేటి సాయి,పి.శివ కుమార్, కే.శ్రవణ్ కుమార్, ఎస్.అశోక్, బి.గణేష్,నవీన్ సింగ్, టి.హరీష్, లవన్,బండి సురేష్,పొలవేని సతీష్, పుట్ట శ్రీకాంత్, కరుణాకర్, సాయి, శ్యాంబాబు,శ్రీనాథరెడ్డి,ఝాన్సీ,మమత,సుష్మ రెడ్డి,నర్సింగం తదితర న్యాయవాదులు పాల్గొన్నారు. న్యాయవాదుల నిరసన దీక్షకు నిమ్మనపల్లి సర్పంచ్ వేల్పుల రమేష్,బీజేపీ పట్టణ అధ్యక్షుడు పెంజర్ల రాకేష్ సంఘీభావం తెలిపారు.

# కార్పొరేట్ వ్యవస్థలకు దోచిపెడుతున్న కేంద్ర ప్రభుత్వం

**ఈ నెల19 న సిరిసిల్లలో నిరసన ప్రదర్శన - ధర్నా**
**సిఐటియు,రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరణ**

**వాస్తవం : సిరిసిల్ల**

కార్మికుల, రైతుల, వ్యవసాయ కూలీల, పేదలకు కడుపులను కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్ వ్యస్థలకు దోచిపెడుతోందని, ఈనెల 19న సిరిసిల్లలో నిర్వహించే నిరసన ప్రదర్శన, ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిఐటియు ఐక్య రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ పిలుపునిచ్చింది. సిరిసిల్ల పట్టణంలోని బివై నగర్ లోని కామ్రేడ్ అమృత్ లాల్ శుక్ల కార్మిక భవన్‌లో గురువారం సిఐటియు జిల్లా కార్యాలయంలో సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ముఖ్య నాయకుల సమావేశం సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశంలో కేంద్ర బిజెపి ప్రభుత్వ అనుసరిస్తున్న కార్మిక , రైతు , వ్యవసాయ కార్మిక , ప్రజా వ్యతిరేక విధానాలపై జనవరి 19న జిల్లా కేంద్రంలో ప్రదర్శన - ధర్నా నిర్వహించాలని నిర్ణయించారు. అనంతరం ఈ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గన్నేరం నర్సయ్య లు మాట్లాడుతూ... కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్మిక,రైతు, వ్యవసాయ కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను దూకుడుగా అవలంబిస్తు కార్పొరేట్లకు దోచిపెడుతుందని మండిపడ్డారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి పెట్టుబడిదారులు , కార్పొరేట్లకు అనుకూలంగా కార్మిక వర్గాన్ని బానిసత్వంలోకి నెట్టే విధంగా నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చుతు నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని, అదేవిధంగా రైతులకు సంబంధించి కార్పొరేట్లకు లాభం జరిగే విధం గా జాతీయ విత్తన బిల్లును తీసుకురా వడం జరిగిందని , గ్రామీణ పేదలు , వ్యవసాయ కూలీలు అట్టడుగు వర్గాల ప్రజలకు సంబంధించి పోరాడి సాధిం చుకున్న మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే విధంగా ఈ చట్టంలోని విధానాలను మార్చుతూ వి బి జి రామ్ జి పేరుతో బిల్లు తీసుకురావడం జరిగిందని, అనేక సంవత్సరాలుగా ప్రజలకు సేవలు అం దిస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవే టీకరిస్తూ ఇన్సూరెన్స్ రంగంలో వంద శాతం ఎఫ్ డి ఐ లకు అనుమతి ఇ చ్చిందని, విద్యుత్ సవరణ చట్టాన్ని తీసుకొచ్చి పేద ప్రజలపై భారాలు మోపడం జరుగుతుందన్నారు. కేంద్ర బిజెపి ప్రభు త్వ కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై సిఐటియు, రైతు , సంఘం




వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గ్రామస్థాయిలో ఉన్నటువంటి అన్ని వర్గాల ప్రజలను చైతన్యం చేసి జనవరి 19న జిల్లా కేం ద్రంలో పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన ధర్నా కార్యక్రమాలను చేపట్టడం జరు గుతుందని, ఈ కార్యక్రమాలలో జిల్లాలోని అన్ని రంగాల కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, పేద ప్రజలందరు కూడా పెద్ద ఎత్తున పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అన్నల్దాస్ గణేష్ , భింగి సంపత్ పాల్గొన్నారు.

# ఎండగడతాం తిప్పికొడతాం

## భారీ సభలకు అధికార,విపక్షాలు రెడీ



- ఉమ్మడి జిల్లాల్లో కాంగ్రెస్ భహిరంగ సభలు
- మున్సిపల్ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ నిర్ణయం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి బాధ్యతలు
- ములుగు సభకు రాహుల్,సోనియాలకు ఆహ్వానం
- ప్రభుత్వ వైఫల్యాలపై సభలతో జనంలోకి బీఆర్ఎస్
- బీఆర్ఎస్ విమర్శలను తిప్పికొట్టే వ్యూహంలో హస్తం

**మరికొన్ని రోజుల్లో మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో సైతం ప్రభంజనం సృష్టించాలని కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అలాగే ప్రభుత్వంపై ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న విమర్శలను తిప్పికొట్టే లక్ష్యంతో అధికార కాంగ్రెస్ పార్టీ సంచలన నిర్ణయం తీసుకుంది.తెలంగాణలోని తొమ్మిది ఉమ్మడి జిల్లాల్లో భారీ బహిరంగ సభలు నిర్వహించనుంది. ఫిబ్రవరి 3 నుంచి 9వ తేదీ వరకు ఈ బహిరంగ సభలు నిర్వహించాలని తేదీలను ఫిక్స్ చేసింది. ఇంకోవైపు రాష్ట్రంలో రేవంత్ ప్రభుత్వ తీరును ఎండగడతామంటూ బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు.అందుకోసం భారీ బహిరంగ సభలు నిర్వహిస్తామంటూ ఆయన ఇప్పటికే మీడియా వేదికగా స్పష్టమైన ప్రకటన చేశారు. అలాంటి వేళ బీఆర్ఎస్ పార్టీ కంటే ముందే భారీ బహిరంగ సభలు నిర్వహించడం ద్వారా ప్రజల్లోకి వెళ్లాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది.**

**హైదరాబాద్, జనవరి 08:**
మరికొన్ని రోజుల్లో మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో సైతం ప్రభంజనం సృష్టించాలని కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అలాగే ప్రభుత్వంపై ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న విమర్శలను తిప్పికొట్టే లక్ష్యంతో అధికార కాంగ్రెస్ పార్టీ సంచలన నిర్ణయం తీసుకుంది.తెలంగాణలోని తొమ్మిది ఉమ్మడి జిల్లాల్లో భారీ బహిరంగ సభలు నిర్వహించనుంది. ఫిబ్రవరి 3 నుంచి 9వ తేదీ వరకు ఈ బహిరంగ సభలు నిర్వహించాలని తేదీలను ఫిక్స్ చేసింది. ఈ బహిరంగ సభల సమన్వయ బాధ్యతను రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి అప్పగించింది. వీటిని పర్యవేక్షంచే బాధ్యతను రాష్ట్ర పార్టీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌తోపాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు కట్టబెట్టింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ములుగు వేదికగా నిర్వహించే బహిరంగ సభకు పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలను ఆహ్వానించాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకత్వం భావిస్తోంది. మండలాల్లో సైతం ఈ సభలను విస్తృతంగా నిర్వహించాలని నిర్ణయించారు. ఇప్పటికే ఒక మండలం బాధ్యతను తాను తీసుకుంటానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ పార్టీ విమర్శలు తిప్పికొట్టేందుకు ఈ భారీ బహిరంగ సభలు నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. అంతేకాకుండా ఈ సభల వేదిక మీద నుంచి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత.. ఆరు గ్యారంటీలు, రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్, మహాలక్ష్మి తదితర పథకాలు అమలును వివరించడం ద్వారా ప్రతిపక్ష విమర్శల తిప్పికొట్ట వచ్చనే లక్ష్యంలో ఈ కీలక నిర్ణయాన్ని ఆ పార్టీ తీసుకుంది.ఇంకోవైపు రాష్ట్రంలో రేవంత్ ప్రభుత్వ తీరును ఎండగడతామంటూ బీఆర్ఎస్ పార్టీ అధి నేత, మాజీ సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు.అందుకోసం భారీ బహిరంగ సభలు నిర్వహిస్తామంటూ ఆయన ఇప్పటికే మీడియా వేదికగా స్పష్టమైన ప్రకటన చేశారు. అలాంటి వేళ బీఆర్ఎస్ పార్టీ కంటే ముందే భారీ బహిరంగ సభలు నిర్వహిం చడం ద్వారా ప్రజల్లోకి వెళ్లాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. ఆ దిశగా ఆ పార్టీ అగ్రనాయకత్వం వడివడిగా అడుగులు వేస్తోంది.

# ఎవరి జాగీరు అని విభజిస్తున్నారు

## హైదరాబాద్ వద్దు సైబరాబాద్ ముద్దు

### పట్లోళ్ల కార్తీక్ రెడ్డి

**వాస్తవం: రాజేంద్రనగర్**


ప్రజాభీష్టం మేరకు చేపట్టాల్సిన జోన్లు, డివిజన్ల ఏర్పాటును ఎవరి జాగీరు అనుకొని విభజన చేస్తున్నారని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. రాజేంద్రనగర్ సర్కిల్‌ను హైదరాబాద్‌లో కలపడాన్ని వ్యతిరేకిస్తూ చేపట్టిన నిరసన దీక్షలో ఆయన పాల్గొన్నారు. గురువారం అరాంఘర్ చౌరస్తా పిల్లర్ నెంబర్ 320 వద్ద స్థానిక నాయకులతో కలిసి బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ... నియోజకవర్గ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు అడ్డగోలుగా విభజిస్తుంటే కనిపించడం లేదా అని ప్రశ్నించారు. రాజేంద్రనగర్ సర్కిల్‌ను హైదరాబాద్‌కు మార్చద్దని చరిత్రను చెరపొద్దని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రజాబీష్టానికి వ్యతిరేకంగా ప్రభుత్వం నిర్ణయాలను తీసుకోవడం సిగ్గుచేటని నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ పార్టీ స్వలాభం కోసం తలా తోక లేని విధంగా జోన్లు, డివిజన్లను విభజించిందని ఆరోపించారు. చౌకబారు నిర్ణయం వల్ల రాజేంద్రనగర్ సర్కిల్ అస్తిత్వం కోల్పోయే ప్రమాదం ఉందని వాపోయారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ప్రజల మనోభావాలకు విలువ ఇవ్వాలని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను, నిర్ణయాలను వెనక్కి తీసుకోకపోతే బిఆర్ఎస్ పార్టీ మరో ఉద్యమానికి కార్యరూపం దాలుస్తుందని హెచ్చరించారు. రాజేంద్రనగర్ సర్కిల్ హైదరాబాద్ లో వద్దని సైబరాబాద్‌లోనే ఉండే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో కార్పొరేటర్ అర్చన జయప్రకాష్,కొలన్ సుభాష్‌రెడ్డి, డి.రమేష్ ముదిరాజ్, ఎస్. వెంకటేష్, పోరెడ్డి ధర్మా రెడ్డి, జీవన్ దాస్, వనం శ్రీ రామ్ రెడ్డి, చెట్టిగారి నరేందర్, బంగి శ్రీనివాస్,రాజేంద్రనగర్, నాయకులు పాల్గొన్నారు.



# 'వేదాంత' సంపదలో 75% సమాజానికే

## పారిశ్రామికవేత్త అగర్వాల్ వెల్లడి
## కుమారుడి మరణంపై తీవ్ర ఆవేదన

**న్యూఢిల్లీ:** ప్రముఖ పారిశ్రామికవేత్త, వేదాంత చైర్మన్ అనిల్ అగర్వాల్ కుమారుడు అగ్నివేశ్ (49) గుండె పోటుతో అమెరికాలో మరణించారు. అనిల్ మాట్లాడుతూ, ఇది తన జీవితంలో అత్యంత చీకటి రోజు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన కుమారుడు మెటల్స్ బిజినెస్‌లో ఉత్తమ కంపెనీల్లో ఒకటైన ఫ్యుజీరా గోల్డ్‌ను స్థాపించి, విజయవంతంగా నిర్వహించారు. హిందుస్థాన్ జింక్ చైర్మన్‌గా కూడా పని చేశారు. తన కుమారుడు ఎన్ని విజయాలు సాధించినప్పటికీ నిరాడంబరంగా, ఆత్మీయంగా, మంచి మనిషిగా వ్యవహరించారని అనిల్ తెలిపారు. ఈ విషాదం తన దాతృత్వ స్వప్నాన్ని మరింత పటిష్టపరిచిందన్నారు. తాను తన కుమారుడితో పంచుకున్న దాతృత్వ స్వప్నం మరింత బలోపేతమైందని చెప్పారు. ఆకలితో నిద్రపోయే చిన్నారి ఒకరు కూడా ఉండకూడదని, విద్యకు దూరమయ్యే బాలబాలికలు ఉండకూడదని, ప్రతి మహిళ తన కాళ్లపై తాను నిలబడగలగాలని, ప్రతి యువ భారతీయునికి అర్థవంతమైన పని దొరకాలని తాము కలలుగన్నామని వివరించారు. మేం సంపాదించిన దానిలో 75 శాతానికిపైగా సమాజానికి తిరిగి ఇస్తానని తాను తన కుమారునికి మాట ఇచ్చానని తెలిపారు. "నేడు నేను ఆ మాటను పునరుద్ఘాటిస్తున్నాను, మరింత నిరాడంబర జీవితాన్ని గడపాలని దృఢంగా సంకల్పించుకున్నాను" అని చెప్పారు.



# ఘనంగా సీఎం కప్-2026 ప్రారంభం

**వాస్తవం : జైపూర్**

ప్రభుత్వం క్రీడల అభివృద్ధి, యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసే లక్ష్యంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ 2026 కార్యక్రమం జైపూర్ మండలంలో శుభారంభం పొందింది. ఈ సందర్భంగా మండల అధికారులు, విద్యార్థులు కలిసి నిర్వహించిన టార్చ్ ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల యువతకు సమాన అవకాశాలు కల్పించి, క్రీడల ద్వారా ఆరోగ్యవంతమైన, క్రమశిక్షణ కలిగిన సమాజాన్ని నిర్మించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యంగా అధికారులు పేర్కొన్నారు. పోటీల్లో వివిధ క్రీడాంశాలలో ప్రతిభ చూపిన క్రీడాకారులను గుర్తించి, వారికి తగిన ప్రోత్సాహకాలు, శిక్షణ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. వివరాల ప్రకారం ఈ నెల 17 నుంచి 22 వరకు గ్రామ స్థాయిలో, 28 నుంచి 31 వరకు మండల స్థాయిలో, ఫిబ్రవరి 3 నుంచి 7 వరకు నియోజకవర్గ స్థాయిలో, ఫిబ్రవరి 10 నుంచి 14 వరకు జిల్లా స్థాయిలో, అలాగే ఫిబ్రవరి 19 నుంచి 26 వరకు రాష్ట్ర స్థాయిలో పోటీలు నిర్వహించనున్నారు. ఈ పోటీలు యువతలో క్రీడలపై ఆసక్తిని పెంపొందించడమే కాకుండా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు మార్గదర్శకంగా నిలుస్తాయని అధికారులు తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సంబంధిత అధికారులు, స్థానిక సంస్థలు, గ్రామ పంచాయతీలు, పంచాయతీ కార్యదర్శులు, క్రీడా సంఘాలు, యువత సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ ఆదేశాల మేరకు కార్యక్రమాన్ని అమలు చేయాలని కోరారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. సత్యనారాయణ, తహసిల్దార్ కె. వనజారెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ నవీన్, మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపు రావు, సబ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్, మండల విద్యాధికారి శ్రీనివాస్, ఉన్నత పాఠశాల పిడి గోపాల్, ఉపాధ్యాయులు, జైపూర్ గ్రామ సర్పంచ్ కె. భాస్కర్, పంచాయతీ కార్యదర్శులు ఏ. సుమన్, బి. ఉదయ్ కుమార్, టి. శ్రీనివాస్, డి. రజిత, స్థానిక ప్రజా ప్రతినిధులు, మండల కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# ఉపాధి హామీని నిర్వీర్యం చేసే కుట్ర

## ఉపాధి హామీతో విప్లవాత్మక మార్పులు
## పథకం మార్పువెనక మోడీ కుట్ర
## కార్పోరేట్ వ్యవస్థలకు దోచిపెట్టడానికే పేరు మార్పు
## వికసిత్ భారత్‌కాదు ...సంక్షోభిత భారత్
## కార్యకర్తల కష్టం, త్యాగాలతోనే అధికారంలో ఉన్నాం
## వచ్చిన పదవులన్నీ కార్యకర్తలు ఇచ్చినవే
## సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, జనవరి 8:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో (ఎంజీఎన్ఆర్ఈజీఏ) ఎన్నో విప్లవాత్మక మార్పులు వచ్చాయని, దేశవ్యాప్తంగా దీనికి గుర్తింపు లభించిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం నాడు గాంధీభవన్‌లో పీసీసీ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకం వల్ల వెట్టిచాకిరి ఆగిపోయిందని, గ్రామాల నుంచి వలసలు తగ్గాయన్నారు. అలాగే పనికితగ్గ వేతనం డిమాండ్ చేసే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. దేశంలో 80 శాతం మంది ఈ ఉపాధి హామీపై ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రపన్నుతోందని సీఎం రేవంత్ ఆరోపించారు. పథకం పేరు మార్పు వెనుక ప్రధాని మోదీ కుట్ర ఉందని ఆయన ఆరోపించారు. ఎస్ఐఆర్ వెనుక పెద్ద కుట్ర ఉందని.. వీబీ జీ రామ్ జీ (వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్) చట్టాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేశామన్నారు. ఉపాధి హామీని రద్దు చేస్తే మళ్లీ వలసలు ప్రారంభమవుతాయని హెచ్చరించారు. కార్పొరేట్ కంపెనీలకు లాభం చేకూర్చేందుకు, అదానీ-అంబానీలకు ప్రజలను కూలీలుగా మార్చేందుకు ఉపాధి హామీని రద్దు చేస్తున్నారని విమర్శించారు. వికసిత్ భారత్ కాదు.. సంక్షోభ భారత్‌ను సృష్టిస్తున్నారని మండిపడ్డారు. నల్ల చట్టాల విషయంలో క్షమాపణ చెప్పే వరకు వదల్లేదని.. ఇప్పుడు ఉపాధి హామీ విషయంలోనూ క్షమాపణ చెప్పాల్సిందేనని డిమాండ్ చేశారు. అధికారం ఉందని మోదీ ప్రభుత్వం ఇష్టారీతిన వ్యవహరిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ ఆరోపించారు. ఈ సమావేశంలో పార్టీ కార్యకర్తల పాత్రను ముఖ్యమంత్రి రేవంత్ కొనియాడారు. కార్యకర్తల కష్టం, త్యాగాలతోనే అధికారంలో ఉన్నామని.. వచ్చిన పదవులన్నీ కార్యకర్తలు ఇచ్చినవేనని చెప్పారు. అందుకే స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలను గెలిపించుకోవాలని



పిలుపునిచ్చారు. సర్పంచ్ ఎన్నికల్లో 66 శాతంపైగా కాంగ్రెస్ గెలిచిందని, మున్సిపల్ ఎన్నికల్లోనూ గెలవాలని ధీమా వ్యక్తం చేశారు. కష్టపడినవాడు ఎప్పుడూ నష్టపోడని తెలిపారు. కాంగ్రెస్ మంత్రులంతా కష్టపడి పైకొచ్చినవారేనని, పార్టీ అవకాశం ఇస్తే తనతోపాటు ఎవరికైనా గుర్తింపు వస్తుందని పేర్కొన్నారు.